www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి


తెలుగు దిన పత్రిక

గురువారం, హైదరాబాద్ | 11.04.2024 | సంపుటి:2 సంచిక: 180

పాఠకులకు, ప్రకటనకర్తలకు, రంజాన్ శుభాకాంక్షలు
- రజిని మాదారపు, మేనేజింగ్ డైరెక్టర్

# సొంతకుంపటికి రేవంత్ యత్నం

- ఆయనతో టచ్ లో 25 మంది ఎమ్మెల్యేలు
- బీఆర్ఎస్ నుంచి మరికొంతమందిని గుంజుతారు
- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సొంతపార్టీవాళ్లే కూల్చుకుంటారు
- పాలమూరులో ఓడించేందుకు కుట్ర చేస్తున్నారని రేవంతే అంటున్నారు
- గేట్లు ఎత్తితే ఎమ్మెల్యేలు ఎక్కడ?
- బీజేపీఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

కాంగ్రెస్ పార్టీలో రేవంత్‌రెడ్డికి కంఫర్ట్‌గా లేదని.. ఆయన సొంత దుకాణం కోసం ప్రయత్నాలు చేస్తున్నారని బీజేపీ ఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్‌ని ఓడించే ప్రయత్నం చేస్తున్నారని స్వయంగా సీఎం చెబుతున్నారని.. వెన్నుపోటు రాజకీయాలు చేస్తున్నారని స్వయంగా రేవంత్ అనుకుంటున్నారన్నారు. పీసీసీ పదవి వేరే.. సీఎం పదవి వేరేనన్నారు. సీఎం పదవి కోసం పది మంది పోటీపడుతున్నారని.. సెకండ్ పొజిషన్ కోసం కాంగ్రెస్‌లో పోటీపడుతున్నారన్నారు. భట్టి బీ ట్యాక్స్ అని కాంగ్రెస్ మిగతా 2లో

# భువనగిరి గెలిచితీరాలి

- సిట్టింగ్ స్థానాన్ని నిలుపుకోవాలి
- అంతా కలిసి కట్టుగా పనిచేయండి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- రాజగోపాల్ రెడ్డి ఇంట్లో సమీక్షా సమావేశం
- భువనగిరికి నామినేషన్ వేసిన రోజే మొదటి బహిరంగసభ
- హాజరుకానున్న ప్రియాంకా గాంధీ



**విశాల భారతి,స్టేట్ బ్యూరో:**

సీఎం రేవంత్ రెడ్డి ఎంపీ రాజగోపాల్ రెడ్డి నివాసానికి వెళ్లారు. భువనగిరి పార్లమెంట్ ముఖ్య నేతలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లోక్ సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన విది విధానాలపై దిశానిర్దేశం చేశారు. సిట్టింగ్ స్థానాన్ని నిలుపుకునేందుకు ప్రతి ఒక్కరూ కింది స్థాయి నుంచి పనిచేయాలని ఆదేశాలు జారీ చేశారు. భువనగిరి పార్లమెంట్ సిగ్మెంట్ ముఖ్య నేతలతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్ణయాలపై దిశా నిర్దేశం చేశారు. భువనగిరి టికెట్ ఆశించి అసంతృప్తితో ఉన్న నేతలు సమన్వయంతో ముందుకు పోవాలని సీఎం వారికి సూచించారు. ఈ నెల 21న భువనగిరిలో చామల కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ వేయనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి పార్టీ ముఖ్య నేతలకు వెల్లడించారు. భువనగిరిలో నామినేషన్ వేసిన తొలిరోజునే సీఎం భారీ బహిరంగ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. 17 నియోజక వర్గాల్లో నామినేషన్ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా హాజరుకానున్నట్లు కాంగ్రెస్ పార్టీ తెలియజేసింది. మే మొదటి వారంలో భువనగిరిలో పార్లమెంట్ నియోజకవర్గంలో నిర్వహించబోయే భారీ బహిరంగ సభకు ప్రియాంక గాంధీ హాజరుకానున్నట్లు కాంగ్రెస్ అధిష్ఠానం వెల్లడించింది. భువనగిరిలో చామల కిరణ్ కుమార్ రెడ్డికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డి పోటీ చేస్తుండగా.. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా క్యామ మల్లేష్ ఎన్నికల బరిలో నిలబడనున్నారు. గత ఎన్నికల్లోనూ భువనగిరిలో కాంగ్రెస్ పార్టీ గెలిచింది. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎన్నికయ్యారు. ఎమ్మెల్యేగా గెలవడంతో ఎంపీగా రాజీనామా చేశారు. ప్రస్తుతం భువనగిరికి సిట్టింగ్ ఎంపీ గా ఎవరూ లేరు. గతంలో రాజగోపాల్ రెడ్డి.. రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేసేవారు. ఆయననే కారణంగా చూపి బీజేపీలో చేరారు. తర్వాత మళ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచే అవకాశం ఉందని.. మళ్లీ కాంగ్రెస్ లో చేరారు. తనపై ఎన్ని విమర్శలు చేసినా.. రేవంత్ రెడ్డి.. ఎప్పుడూ పట్టించుకోలేదు. ఇప్పుడు భువనగరిలో గెలుపు బాధ్యతల్ని తీసుకునేందుకు కోమటిరెడ్డి కూడా రెడీ అయ్యారు.



## కేసీఆర్ తెలంగాణను దివాళా తీయించారు

- రాహుల్ గాంధీ ఖేల్ ఖతమ్
- తెలంగాణలో కాంగ్రెస్ ఊసేలేదు
- మోడీ ప్రభంజనాన్ని ఎవరూ తట్టుకోలేరు
- చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

మిగతా 2లో

## పాకిస్థాన్‌తో పోల్చి దేశ గౌరవాన్ని తగ్గిస్తున్నారు

- రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క
- ఎన్నికలు వస్తే బీజేపీకి దేశ సైనికుల సమస్యలు గుర్తుకువస్తాయి

వివరాలు 2లో





## కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా నివేదిత

### ఫిక్స్ చేసిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నివేదిత పేరును పార్టీ అధినేత కేసీఆర్ ఖరారు చేశారు. పార్టీ ముఖ్యులు, స్థానిక నేతలతో చర్చించిన అనంతరం దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతురు నివేదితను అభ్యర్థిగా ప్రకటించినట్లుగా బీఆర్ఎస్ పార్టీ అధికారిక మిగతా 2లో



## మన పంచాయితీ రాముడితో కాదు.. బీజేపీతో..

- ఈ పదేండ్లలో బీజేపీ రాష్ట్రానికి చేసిందేంటి?
- రైతులకు కాషాయపార్టీ ఒక్క రూపాయి అయినా ఇచ్చిందా?
- భద్రాచలం గుడికి డబ్బులు ఎందుకు ఇవ్వలేదు
- కరోనా టైంలో బీజేపీ ఏం చేసిందో చూశాం
- కూలీలు సొంత ఊర్లకు వెళ్లేందుకు ఫ్రీ రైళ్లు కూడా పెట్టలేదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

శ్రీరాముడు అందరివాడు.. ఆ రాముడితో మనకు పంచాయితీ లేదు.. పంచాయితీ అంతా బీజేపీతోనే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ మీటింగ్‌లో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఈ పదేండ్లలో ఏం చేశారని బీజేపోళ్లను ప్రశ్నిస్తే జైశ్రీరాం అంటారు. మనకు రాముడితో పంచాయితీ లేదు.. రాముడికి మొక్కుదాం.. బీజేపీని తొక్కుదాం. రాముడు బీజేపీ పార్టీ మిగతా 2లో



## మహిళకు ముద్దు పెట్టిన బీజేపీ అభ్యర్థి

- ఎన్నికల ప్రచారంలో ఘటన
- బీజేపీపై తృణమూల్ కాంగ్రెస్ విమర్శలు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

లోక్‌సభ ఎన్నికల ప్రచారం అన్ని రాష్ట్రాల్లో కొనసాగుతోంది. ఈ క్రమంలోనే బెంగాల్‌లో బీజేపీ ఎంపీ ఖగేన్ ముర్ము ప్రచారంలో భాగంగా ఓ మహిళకు ముద్దు పెట్టడం వివాదాస్పదమవుతోంది. ప్రస్తుతం ఈ ఫొటో సోషల్ మిగతా 2లో

## టెట్ దరఖాస్తు గడువు పొడిగింపు

- నిన్నటితో ముగిసిన గడువు
- ఏప్రిల్ 20 వరకు అవకాశం
- ఇప్పటి వరకు 1,93,135 లక్షల దరఖాస్తులు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష 2024 దరఖాస్తు గడువును ప్రభుత్వం పొడిగించింది. ముందుగా ప్రకటించిన షెడ్యూలు ప్రకారం.. ఏప్రిల్ 10తో గడువు ముగియాల్సి ఉండగా.. ఏప్రిల్ 20 వరకు దరఖాస్తుకు అవకాశం కల్పించింది. ఏప్రిల్ 9 సాయంత్రం నాటికి కేవలం టెట్‌కు 1,93,135 లక్షల దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. ఇందులో పేపర్1కు 72,771 మంది, పేపర్2కు 1,20,364 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. గతంతో పోల్చితే దరఖాస్తులు భారీగా తగ్గడంతో ప్రభుత్వం గడువు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అదేవిధంగా దరఖాస్తుల్లో ఏమైనా తప్పులుంటే సరిచేసుకునేందుకు ఏప్రిల్ 11 నుంచి 20 వరకు అభ్యర్థులకు అవకాశం కల్పించింది. ఈసారి నిరుద్యోగులతోపాటు ఉపాధ్యాయులు కూడా టెట్ పరీక్ష రాస్తారని విద్యాశాఖ భావించింది. కానీ ఈసారి దరఖాస్తు గడువు ముగిసే సమయానికి 2 లక్షల మంది కూడా దరఖాస్తు చేసుకోలేకపోయారు. టెట్ ఫీజులను భారీగా పెంచిన సంగతి తెలిసిందే. ఒక పేపర్‌కు రూ.1000, రెండు పేపర్లకు రూ.2,000 ఫీజు పెంచారు. మరోవైపు గడువు పెంచాలని వచ్చిన వినతుల నేపథ్యంలో ప్రభుత్వం మరో 10 రోజులపాటు టెట్ దరఖాస్తుకు అవకాశం కల్పించింది



## ప్రధాని మోడీపై ఈసీకి ఫిర్యాదు

- ఎన్నికల నిబంధన ఉల్లంఘించారని ఆరోపణ
- బీజేపీ గెలవాలని ప్రజలు పూజలు చేయాలని పిలుపు
- తప్పుబట్టిన ఢిల్లీ లాయర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ప్రధాని నరేంద్ర మోదీ ఎన్నికల కోడ్‌ని ఉల్లంఘించారని ఓ ఢిల్లీ లాయర్ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. నిబంధనల్ని పట్టించుకోకుండా మోదీ ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ప్రసంగిస్తున్నారంటూ లేఖ రాశారు. మిగతా 2లో

# సొంతకుంపటికి రేవంత్ యత్నం

**మొదటిపేజీ తరువాయి**

వాళ్లే లీకులు ఇచ్చారన్నారు.
చంద్రబాబుకు, రేవంత్‌కు సేమ్ పోలికలు ఉన్నాయన్నారు. ఎల్లో కాంగ్రెస్, గ్రీన్ కాంగ్రెస్, గాంధీ కాంగ్రెస్ పేరుతో మూడు గ్రూప్‌లు ఉన్నాయని.. 25 మందితో తన వర్గం ఎమ్మెల్యేలకు తోడుగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను తెచ్చుకోవాలని రేవంత్ చూస్తున్నారన్నారు. రేవంత్‌కు పోటీగా 25 మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని ఉత్తమ్ కామెంట్ చేశారని.. సీఎం స్థాయిలో ఉండి కుట్ర చేస్తున్నారనడం ఆయన రేవంత్ అసమర్థతకు నిదర్శనమన్నారు. గేట్లు ఓపెన్ చేసినా, విండోలను ఓపెన్ చేసినా ఎవరు కాంగ్రెస్‌లోకి వెళ్లడం లేదన్నారు. రేవంత్ రెడ్డికి కాంగ్రెస్‌లో కంఫర్ట్ లేదని.. సొంత దుకాణం కోసం రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారన్నారు. గేట్లు ఎత్తేమని చెబుతున్నారు కదా.. ఎక్కడ ఎమ్మెల్యేలు? అంటూ ప్రశ్నించారు. తాము గేట్లు ఎత్తాల్సిన అవసరం లేదని.. ఉప ఎన్నికలు వస్తే హేయ్ శ్రీరామ్ అంటామన్నారు.

కాంగ్రెస్ పార్టీని ఎవరు ఏమి చేయాల్సిన అవసరం లేదని.. వాళ్ల మధ్య విభేదాలే వాళ్లను వీక్ చేస్తాయన్నారు. తమ మా ఎమ్మెల్యేలు ఎవరితో టచ్‌లో లేరని.. బీజేపీ ప్రజలను నమ్ముకుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో వాళ్లలో వాళ్లే కొట్టుకుంటారన్నారు. ప్రభుత్వం కూలిపోతుందని.. ముఖ్యమంత్రి వెంట భారీ వ్యవస్థ ఉన్నప్పటికీ కుట్ర జరుగుతుందని రేవంత్ అంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఐదుగురు షిండేలు ఉన్నారని.. రేవంత్ రెడ్డి ప్లాన్ ఏ అంటే పార్టీలో ఉంటే.. నా వెంట ఎంత మంది వస్తారు ? ప్లాన్ బీ అంటే.. పార్టీ నుంచి బయటకు వచ్చి సొంతంగా దుకాణం పెట్టుకుంటే ఎంత మంది వస్తారు ? అన్నారు. రేవంత్ టెన్షన్ తట్టుకోలేక ఓ ఐపీఎస్ అధికారి గుండెపోటుతో మరణించారని ఆరోపించారు



# మన పంచాయితీ రాముడితో కాదు.. బీజేపీతో..

**మొదటిపేజీ తరువాయి**

మనిషి కాదు.. ఆయన అందరి మనిషి. ఆయన లోక ప్రియుడు. అలాంటి రాముడితో మనకు తగాదా లేదు. రాముడి పేరు చెప్పుకుని రాజకీయం చేసే బీజేపీని తన్ని తరిమేయాలన్నారు కేటీఆర్.
ఈటల రాజేందర్ బాధపడుతున్నారట..
ఈ పదేండ్లు ఏం చేశారని ప్రశ్నిస్తే చెప్పేటందుకు బీజేపీ నేతల వద్ద ఏం లేదు. రైతు రుణమాఫీ విషయంలో ఈటల రాజేందర్ బాధపడుతున్నారట. రూ. పద్నాలుగున్నర లక్షల కోట్ల రుణాలను బడా వ్యాపారులకు మోదీ మాఫీ చేశారు. కానీ రైతులకు సంబంధించి ఒక్క రూపాయి రుణం కూడా మాఫీ చేయలేదు. కరోనా సమయంలో కూలీలు తమ సొంతూర్లకు వెళ్లేందుకు కనీసం ఫ్రీ రైళ్లు పెట్టలేదు మోదీ. కేసీఆర్ మాత్రం 180 రైళ్లు ఫ్రీగా పెట్టి రూ. 500 ఇచ్చి బీహార్, యూపీకి పంపించారు. కానీ మనసు లేని మోదీ ఆ పని చేయలేకపోయారు. ఇవన్నీ మరిచిపోవద్దు. పెద్ద నోట్లు రద్దు చేసి దేశాన్ని ఆగం చేశాడు. పెద్ద పెద్ద సేట్లకు పని చేసే మోదీ.. మనకు, తెలంగాణకు ఏం పని చేయలేదని కేటీఆర్ ధ్వజమెత్తారు.

### భద్రాచలం టెంపుల్‌కు ఒక్కరూపాయి అయినా ఇచ్చిండా..?

తెలంగాణపై బీజేపీకి ప్రేమ ఉంటే.. భద్రాచలం టెంపుల్‌కు ఒక్కరూపాయి అయినా ఇచ్చిండా..?



అయోధ్య రాముడే రాముడా..? భద్రాచలం రాముడు రాముడు కాదా..? ఘట్కేసర్‌లో రామలింగేశ్వర స్వామి టెంపుల్‌కు ఒక్క రూపాయి అయినా కిషన్ రెడ్డి ఇచ్చారా..? ఒక్క రూపాయి కూడా ఇవ్వని బీజేపీకి ఓటు వేద్దామా..? యాదాద్రిని రాజకీయంగా వాడుకోలేదు. దేవుడు దేవుడే.. ధర్మం ధర్మమే.. రాజకీయం రాజకీయమే. ఎవరు మన కోసం పని చేస్తున్నారో.. ఎవరు దేవుళ్లను అడ్డం పెట్టుకుని బతుకుతున్నారో ప్రజలకు వివరించాలి. నిరుద్యోగం, పేదరికం, ధరల పెరుగుదల, మతోన్మాదానికి కారణమైన బీజేపీని పాతరేయాలి అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా నివేదిత

**మొదటిపేజీ తరువాయి**

ప్రకటన చేసింది. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే లాస్య నందిత మరణంతో ఆ స్థానంలో ఉప ఎన్నిక వచ్చిన సంగతి తెలిసిందే. కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే జి.సాయన్న కుమార్తె నివేదిత. 2023 ఫిబ్రవరిలో సాయన్న కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. 2023 నవంబరులో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో సాయన్న కుమార్తె లాస్య నందితకు కేసీఆర్ టికెట్ ఇచ్చారు. ఆ ఎన్నికల్లో లాస్య నందిత విజయం సాధించారు. కానీ, ఎన్నికల ఫలితాలు విడుదలైన మూడు నెలల వ్యవధిలోనే లాస్య నందిత ఓఆర్ఆర్ పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు.

# ప్రధాని మోడీపై ఈసీకి ఫిర్యాదు

**మొదటిపేజీ తరువాయి**

హిందూ దేవతలు, పుణ్యక్షేత్రాల పేర్లు చెప్పి ఓట్లు అడుగుతున్నారని ఆ లేఖలో ప్రస్తావించారు. కొన్ని చోట్ల సిక్కుల పుణ్యక్షేత్రాల పేర్లనూ ప్రస్తావించి ఆ వర్గం ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. బీజేపీ గెలవాలని పూజలు చేయాలని ఓటర్లకు పిలుపునివ్వడాన్నీ తప్పుబట్టారు. గతంలోనూ ప్రధాని మోదీపై ఇలాంటి ఆరోపణలే వచ్చాయి. ఉద్ధవ్ బాల్ థాక్రే శివసేన ఎంపీ సంజయ్ రౌత్ కూడా ప్రధాని మోదీపై ఆరోపణలు చేశారు. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల అమల్లోకి వచ్చిన తరవాత కూడా ఆయన తన ఆఫీస్‌ని ఎన్నికల ప్రచారం కోసం వినియోగించుకున్నారని మండి పడ్డారు. ప్రజా వనరుల్ని వినియోగించుకుని ప్రచారం చేసి ఉంటే ఆ మేరకు మోదీకి కచ్చితంగా బిల్లు పంపించాలని డిమాండ్ చేశారు. మోదీపైనే కాదు. అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మపైనా ఆరోపణలు వచ్చాయి. ఎన్నికల ప్రచారంలో రేషన్ కార్డ్ హోల్డర్స్‌కి డబ్బులు పంచుతామని ప్రకటించారని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ని ఉల్లంఘించారని ఫిర్యాదు చేశారు. అసోం కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ అభ్యర్థి ప్రద్యుత్ బోర్డొలాయ్ ఈ కంప్లెయింట్ ఇచ్చారు. ఎన్నికల తరవాత రేషన్ కార్డ్‌లు ఉన్న వాళ్లందరికీ రూ.10 వేల నగదు అందిస్తామని చెప్పారని, ఇది ఎన్నికల నిబంధనకు విరుద్ధం అని మండిపడ్డారు.

# మహిళకు ముద్దు పెట్టిన బీజేపీ అభ్యర్థి



**మొదటిపేజీ తరువాయి**

మీడియాలో వైరల్ అవుతోంది. ప్రతిపక్షాలు ఆ ఎంపీపై తీవ్రంగా మండి పడుతున్నారు. సోషల్ మీడియాలో వరుస పెట్టి పోస్ట్‌లు పెడుతున్నారు. చంచల్ పార్లమెంటరీ నియోజకవర్గంలో ప్రచారం చేస్తుండగా శ్రీహిపూర్ గ్రామంలో ఓ మహిళ బుగ్గపైన ముద్దు పెట్టాడు ఎంపీ అభ్యర్థి. దీనిపై తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఫైర్ అవుతోంది. ఆ ఎంపీ తీరుపై మండి పడుతోంది. ఈ ఘటనకి, మహిళా రెజ్లర్ల లైంగిక ఆరోపణల కేసుకీ లింక్ పెడుతూ సోషల్ మీడియాలో విమర్శలు చేస్తున్నారు తృణమూల్ నేతలు. బీజేపీ మహిళలకు వ్యతిరేకం అని తేల్చి చెబుతున్నారు. ఇలాంటి పార్టీ అధికారంలోకి వస్తే ఎలా ఉంటుందో ఆలోచించుకోవాలంటూ చురకలు అంటిస్తున్నారు. బెంగాల్ సంస్కృతికి ఈ ఘటన మచ్చతెచ్చి పెట్టిందని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఓట్లు అడగడానికి ఇలా దిగజారిపోవాలా అంటూ ప్రశ్నిస్తున్నారు. బెంగాల్‌లో ఎవరు గెలవాలన్నది ప్రజలే నిర్ణయిస్తారని వెల్లడించారు. ఈ వివాదంపై ఖగేన్ ముర్ము స్పందించారు. తన కూతురిలా భావించి ముద్దు పెట్టినట్టు వివరణ ఇచ్చారు. ఇందులో కూడా తప్పు తీస్తారా అంటూ మండి పడ్డారు. అనవసరంగా రాజకీయం చేస్తున్నారని అన్నారు. కూతురికి ముద్దు పెట్టడంలో తప్పేముందని ప్రశ్నించారు. తృణమూల్ నేతలే దిగజారి ప్రవర్తిస్తున్నారని ఫైర్ అయ్యారు. ఆ మహిళ కూడా స్పందించింది. ఇందులో తప్పేమీ లేదని చెప్పింది. ఇక యూపీలోనూ ఓ స్వతంత్ర అభ్యర్థి వింతగా ప్రచారం చేశాడు. మెడలో చెప్పుల దండ వేసుకుని ఇంటింటికీ తిరిగి ఓటు వేయాలని అందరినీ అడిగాడు. ఎన్నికల సంఘం అతనికి చెప్పులనే పోల్ సింబల్‌గా కేటాయించింది. అందుకే ఆ చెప్పులనే మెడలో వేసుకుని ప్రచారం చేశాడు. ఈ వీడియో తెగ వైరల్ అవుతోంది. ఇప్పుడు బీజేపీ ఎంపీ మహిళకి ముద్దు పెట్టిన ఫోటో కూడా వైరల్ అవుతోంది. తృణమూల్ కాంగ్రెస్ విమర్శిస్తున్నా బీజేపీ మాత్రం ఎదురు దాడికి దిగుతోంది.

# కేసీఆర్ తెలంగాణను దివాళా తీయించారు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీపై బీజేపీ నేత కొండా విశ్వేశ్వర్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ధనిక రాష్ట్రాన్ని కేసీఆర్ దివాలా రాష్ట్రంగా మార్చారని ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ పని అయిపోయిందని విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు.

### కేసీఆర్, రాహుల్ గాంధీపై కొండా విశ్వేశ్వర్ రెడ్డి విసుర్లు

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీపై బీజేపీ నేత కొండా విశ్వేశ్వర్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ధనిక రాష్ట్రాన్ని కేసీఆర్ దివాలా రాష్ట్రంగా మార్చారని ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ పని అయిపోయిందని విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు. ప్రధాని మోదీ ప్రభంజనాన్ని తట్టుకోలేక రాహుల్ గాంధీ కేరళ పారిపోయారని ధ్వజమెత్తారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా చేవెళ్ల నియోజకవర్గంలో కొండా విశ్వేశ్వర రెడ్డి పర్యటించారు. శంకర్ పల్లి మండలంలో గల లక్ష్మారెడ్డి గూడా, గాజుల గూడ, దోబి పెట్ అలంకాన్ గూడ, ఫతేపూర్, బుల్కాపూర్, మూకిళ్ల, ప్రొద్దుటూరు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. దారి పొడవునా ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

### మోదీకి తిరుగులేదు

యావత్ దేశం ప్రధాని మోదీ వెంట నడుస్తోందని విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. లోక్ సభ ఎన్నికల్లో ప్రధాని మోదీకి తిరుగులేదని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ రైతులను ఆదుకునేందుకు సబ్సిడీ ఎరువులు అందిస్తున్నారని గుర్తుచేశారు. పంటకు మద్దతు ధర, కిసాన్ సన్మాన్ నిధి పథకం ద్వారా పెట్టుబడి సాయం అందిస్తున్నారని తెలిపారు. ప్రధాని మోదీ పాలనలో దేశ కీర్తి, ప్రతిష్టలు పెరిగాయని వివరించారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రజా ఆశీర్వాద యాత్రలో బీజేపీ చేవెళ్ల కన్వీనర్, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం, రాజేంద్రనగర్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే, మైలార్ దేవులపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ శంకర్ పల్లి మండల అధ్యక్షుడు రాములు గౌడ్, కన్వీనర్ ప్రతాపరెడ్డి, పార్టీ నాయకులు నరసింహులు, సురేష్ యాదవ్, పరమేశ్వర్ రెడ్డి, కన్నా వాసుదేవ్, కోమటి రెడ్డి దినేష్ రెడ్డి, కృష్ణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రవి, జంగా రెడ్డి, వెంకటేష్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# మద్యంలో ఎంత నీరు కలుపుకోవాలి

**ప్రపంచవ్యాప్తంగా చాలా మంది మద్యం తాగుతారు. మద్యం ఆరోగ్యానికి హానికరమని తెలిసిన కూడా వదలని మద్యం ప్రియులు భారీగా ఉన్నారు. ప్రభుత్వాలకు వచ్చే ఆదాయాల్లో మద్యం ద్వారా వచ్చేది అధిక భాగం ఉంటుంది. దీనిబట్టే మద్యం అమ్మకాలు ఏ స్థాయిలో జరుగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. మద్యం ఆరోగ్యానికి హానికరమని చెపుతున్న ప్రభుత్వాలు, మరోపక్క ఆదాయం కోసం భారీ స్థాయిలో అమ్మకాలు జరుపుతాయి.**

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ మంది సేవించే ఆల్కహాల్‌లో విస్కీ మొదటి స్థానంలో ఉంటుంది. సాధారణంగా విస్కీని నీరు, సోడా, కూల్ డ్రింక్స్‌లో కలుపుకుని తీసుకుంటుంటారు. అయితే మద్యం సేవించే వారిలో సుమారు 99 శాతం మందికి అసలు విస్కీలో ఎంత నీరు కలుపుకోవాలన్న దానిపై అవగాహన ఉండదంట. ఇదేదో ఆషామాషిగా చెబుతోన్న విషయం కాదు. పరిశోధకులు ఓ అధ్యయనం నిర్వహించి మరీ తెలిపారు.

### వివిధ రకాల విస్కీ అధ్యయనం

2023 సంవత్సరంలో నిర్వహించిన ఈ అధ్యయనంలో వాషింగ్టన్ స్టేట్ యూనివర్శిటీ, మిచిగాన్ స్టేట్ యూనివర్శిటీతో పాటు ఒరెగాన్ స్టేట్ యూనివర్సిటీకి చెందిన ఆహార శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. ఇందులో భాగంగా పరిశోధకులు బృందం వివిధ రకాల విస్కీ, నీటిని అధ్యయనం చేసింది. అలాగే విస్కీ రుచిగా ఉండడానికి ఎంత నీరు కలపాలన్న దానిపై పరిశోధనలు చేపట్టారు. ఫుడ్స్ జర్నల్‌లో ప్రచురించిన వివరాల ప్రకారం.. 25 విభిన్న విస్కీలలో ఎంత నీరు కలపాలన్న వివరాలను వెల్లడించారు.

### విస్కీలలో ఎంత నీరు కలపాలి

100 శాతం విస్కీ, 90 శాతం విస్కీలో 10 శాతం నీరు అలాగే.. 80 శాతం విస్కీలో 20 శాతం నీరు, 70 శాతం విస్కీలో 30 శాతం నీరు, 60 శాతం విస్కీలో 40 శాతం నీరు, 50 శాతం విస్కీలో 50 శాతం నీరు కలిపి శాస్త్రవేత్తలు పరీక్షించారు. 80 శాతం నీటిలో 20 శాతం నీటిని కలిపితే విస్కీ రుచిగా ఉంటుందని అధ్యయనంలో తేలింది. ఫలితాల ప్రకారం, 12 ml నీరు విస్కీ రుచి మారకుండా చూస్తుంది. దీని కంటే ఎక్కువ నీరు కలపడం వల్ల విస్కీ పల్చగా మారుతుంది. దీని వల్ల సహజ రుచి పోతుంది. వివిధ రకాల విస్కీలను నీరు ఎలా ప్రభావితం చేస్తుందో కూడా అధ్యయనంలో తెలిపారు.

# పాకిస్థాన్‌తో పోల్చి దేశ గౌరవాన్ని తగ్గిస్తున్నారు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ప్రధాని మోదీ భారతదేశాన్ని పాకిస్థాన్తో పోల్చి దేశ గౌరవాన్ని తగ్గిస్తున్నారని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. మణుగూరులో బుధవారం పర్యటించిన సీతక్క, అక్కడ నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల సమయం వచ్చిందంటే దేశ సైనికుల(Country Soldiers) సమస్యలు, మరణాలు, చాయ్వాలా, పాకిస్థాన్ వంటి విషయాలే బీజేపీకి గుర్తుకు వస్తాయన్నారు. పదేళ్లు దేశాన్ని పాలించిన కాషాయం పార్టీ చేసిన అభివృద్ధిని తీసుకొచ్చిన చట్టాలను వివరించకుండా పాక్తో భారతదేశం పోటీపడుతుందని చెప్పటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇండియా అమెరికా (America Country) వంటి దేశాలతో పోటీ పడే స్థానాల్లో ఉందన్న విషయాన్ని గ్రహించాలన్నారు. ఓట్ల రాజకీయం కోసం ప్రజల మధ్య విద్వేషాలను సృష్టించటం పాకిస్థాన్ వంటి చిన్న దేశంతో భారతదేశాన్ని బీజేపీ పోల్చుతుందన్నారు. భిన్నత్వంలో ఏకత్వంగా దేశాన్ని కాంగ్రెస్ పార్టీ నిర్మిస్తే కమలం



పార్టీ మతవిద్వేషాల రాజకీయం చేస్తోందన్నారు. "ప్రధాని మోదీ మాట్లాడితే చాలు మన దేశాన్ని పాకిస్థాన్తో పోల్చుతున్నారు. ఈ దేశ గౌరవాన్ని కుల, మత రాజకీయాలకు అధికారం కోసం పాక్తో పోల్చి ఇండియా ఔన్నత్యాన్ని తగ్గిస్తున్నారు. దాయాది దేశం స్థాయిలో భారత్ లేదనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. ఎన్నికలు రాగానే సైనిక సమస్యలు, చాయ్వాలా, పాకిస్థాన్ ఇవే గుర్తొస్తున్నాయి తప్ప పదేళ్ల బీజేపీ పాలనలో మీరు ఏమి అభివృద్ధి చేశారో ఎందుకు చెప్పటం లేదన్నారు.

అందరికీ ఇళ్లు, అటవీ హక్కుల చట్టం, ఉపాధి హామీ చట్టాన్ని కాంగ్రెస్ పార్టీ తీసుకొస్తే బీజేపీ పేదలు కట్టుకునే బట్టలు, దేవుని పూజించే అగరబత్తులపై, పాల ఉత్పత్తులపై జీఎస్టీ అమలు చేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ(Congress Party) రూ.400కు వంటగ్యాస్ను అందిస్తే బీజేపీ రూ.1200 కు పెంచిందన్నారు. రెండు కోట్ల ఉద్యోగాల కల్పన హామీపై కమలం పార్టీ నోరు మెదపడం లేదన్నారు.

కార్పొరేట్ కంపెనీలకు లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వ రంగ సంస్థల్ని బీజేపీ మూసివేస్తుందని ఆరోపించారు. దేశ ఐక్యత కోసం ప్రతి ఇంటికి వెళ్తున్న రాహుల్ గాంధీకి(Rahul Gandhi) ఈ ఎన్నికల్లో అవకాశం కల్పించాలన్నారు. 34 ఏళ్లుగా అత్యున్నత పదవి పొందకుండా రాహుల్ గాంధీ కుటుంబం కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి త్యాగం చేసిందని గుర్తు చేశారు. మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ను ఎన్నికల్లో గెలిపించాలని కోరారు.


# దుస్తులు మురికిగా ఉన్నాయని మెట్రో ఎక్కనివ్వలే

- బటన్లు లేని చొక్కా వేసుకున్నాడని అనుమతివ్వలే
- బెంగళూరులోని దొడ్డకళ్లసంద్ర మెట్రో స్టేషన్‌లో ఘటన



**విశాలభారతి:**

ఒక బటన్లు లేని చొక్కా వేసుకున్నాడని, యువకుడి దుస్తులు మురికిగా ఉన్నాయనే కారణంతో మెట్రో స్టేషన్‌లోకి అనుమతి నిరాకరించిన ఘటన బెంగళూరులోని దొడ్డకళ్లసంద్ర మెట్రో స్టేషన్‌లో మంగళవారం చోటు చేసుకుంది. షర్టు బటన్ వేసుకుని శుభ్రమైన దుస్తులతో రావాలని, లేకుంటే స్టేషన్‌లోకి వెళ్లనివ్వబోమని బెంగళూరు మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్(బీఎంఆర్‌సీఎల్) సిబ్బంది యువకుడిని కోరినట్లు తెలుస్తోంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోను ఓ ప్రయాణికుడు బెంగళూరు సౌత్ ఎంపీ తేజస్వి సూర్యకు ట్యాగ్ చేస్తూ ఎక్స్‌లో పోస్ట్ చేశాడు. 'మన మెట్రో ఇలా ఎప్పుడు మారింది?' అంటూ వ్యాఖ్యను జత చేశాడు. ఈ వీడియో సామాజిక మాధ్యమాలలో వైరల్ అవడంతో నెటిజన్ల నుంచి మిశ్రమ స్పందనలు వస్తున్నాయి. తాము ప్రయాణికులందరినీ సమానంగా చూస్తామని బీఎంఆర్‌సీఎల్ సిబ్బంది తెలిపారు. ''ప్రయాణికులు ధనవంతులా, పేదవారా, పురుషులా, మహిళలా అనే భేదం చూపం. ఆ యువకుడు తాగిన మత్తులో ఉన్నాడని అధికారులు అనుమానించారు. మెట్రోలో మహిళలు, పిల్లలు ప్రయాణిస్తుంటారు. వారి భద్రత మా బాధ్యత. అందుకే వారికి ఇబ్బంది కలగకూడదని అతడిని ఆపాము. కౌన్సిలింగ్ ఇచ్చాక మెట్రోలోకి అనుమతించాము'' అని ఓ అధికారి తెలిపారు. గతంలో కూడా ఇలాగే బెంగళూరు మెట్రో రైల్ కార్పోరేషన్ ఒక రైతును దుస్తులు మురికిగా ఉన్నాయని మెట్రోలోకి అనుమతించలేదు. ఆ ఘటనకు సంబంధించిన వీడియో వైరల్ అవడంతో సామాజిక మాధ్యమాల వేదికగా నెటిజన్లు బీఎంఆర్సీఎల్ సిబ్బందిపై నిరసన వ్యక్తంచేశారు. దీంతో అధికారులు మెట్రో సిబ్బందిపై చర్యలు తీసుకున్నారు.



# దాతృత్వం చాటుకున్న ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్

## కర్ణాటక పోలీసులకు రూ.33 కోట్లు మంజూరు

**విశాలభారతి, బెంగుళూరు:**

ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకుంది. సైబర్ నేరాలపై పోరాటంలో భాగంగా బెంగళూరు పోలీసులకు భారీ మొత్తాన్ని విరాళంగా అందజేసింది. కర్ణాటక పోలీసుల సైబర్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ సామర్థ్యాన్ని బలోపేతం చేసేందుకు వీలుగా రూ.33 కోట్లు మంజూరుచేసింది. ఈ విషయాన్ని ఇన్ఫోసిస్ ఫౌండేషన్ సీఎస్ఆర్ విభాగం బుధవారం వెల్లడించింది. ఈమేరకు బెంగళూరులోని సీఐడీ ప్రధాన కార్యాలయంలో సెంటర్ ఫర్ సైబర్ క్రైం ఇన్వెస్టిగేషన్ ట్రైనింగ్ అండ్ రీసెర్చి సహకారాన్ని పునరుద్ధరించేందుకు వీలుగా సీఐడీ, డేటా సెక్యూరిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియాతో చేసుకున్న ఎంవోయూపై సంతకాలు చేసినట్లు పేర్కొంది. సిసిఐటిఆర్ అనుబంధాన్ని మరో నాలుగేళ్ల పాటు పొడిగించడం ద్వారా సైబర్ నేరాల్లో దర్యాప్తు సామర్థ్యం మరింత బలోపేతమవుతుందని ఇన్ఫోసిస్ ఫౌండేషన్ తెలిపింది.




# తనిఖీల్లో పట్టుబడ్డ నగదు

**చిట్యాల, విశాలభారతి:** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు బందోబస్తు కట్టుదిట్టం చేశారు. చిట్యాల మండలం వట్టిమర్తి స్టేజ్ వద్ద ఎస్సై సైదాబాబు, ఎస్ఎస్ టి ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వాహనాల్లో సరైన ఆధారాలు లేకుండా తీసుకెళ్తున్న రూ.130,000 ల నగదును సీజ్ చేయడం జరిగింది.సీజ్ చేసిన నగదును నల్లగొండ జిల్లా ట్రెజరీ కార్యాలయానికి పంపించడం జరిగిందని ఎస్ ఐ సైదాబాబు తెలిపారు.







# బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్ రాంరెడ్డి భూ బకాసురుడు

- బీఆర్ఎస్ రాక్షస పాలనను ప్రజలు ఇంకా మర్చిపోలేదు
- నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి
- ఎన్ఎస్ యుఐ అధ్వర్యంలో ఎంపీ ఎన్నికల సన్నాహక సమావేశం
- మంత్రి కొండా సురేఖ

> **గెలిపించండి.. రుణం తీర్చుకుంటా**
>
> ఎంపీ ఎన్నికలలో తనను గెలిపిస్తే ఈ మెదక్ ప్రాంత అభివృద్ధి పథంలో తీసుకెళ్లి, రుణం తీర్చుకుంటానని ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఒకనాడు ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహించిన ఇందిరమ్మ ప్రధాని అయి ఈ ప్రాంతానికి ఎంతో చేశారని అన్నారు. బీడీఎల్, బిహెచ్ఎల్ తోపాటు అనేక కర్మాగారాలు ఇతరత్రా మౌలిక వసతులను ఇందిరాగాంధీ కల్పించి అభివృద్ధికి బాటలు వేశారన్నారు. ప్రస్తుతానికి బిఆర్ఎస్ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థి ఎమ్మెల్సీగా ఉన్నప్పటికీ ఎవరికి సహాయం అందించినది లేదన్నారు. తనను గెలిపిస్తే 100 కోట్లతో ట్రస్టును ఏర్పాటు చేసి, సహాయం చేస్తున్నానని ప్రగల్బాలు పలుకుతున్నాడు అన్నారు. ఐఎన్ టియుసి జిల్లా అధ్యక్షుడు కొల్ల్మారి నరసింహారెడ్డి, అసెంబ్లీ ఇంచార్జ్ వినయ్ గౌడ్, చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ రవీందర్ గౌడ్, బొల్లారం మున్సిపల్ చైర్మన్ అంతిరెడ్డి గారి అనిల్ కుమార్, పీసీసీ మెంబర్లు, బ్లాక్ కాంగ్రెస్, మండల ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, నాయకులు శ్రీశైలం, రవీందర్, నారాయణ రెడ్డి, ఎన్ఎస్ యుఐ సభ్యులు, యూత్ కాంగ్రెస్ సభ్యులు, మహిళా కాంగ్రెస్ సభ్యులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.
>
> **- ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్**

మెదక్ పార్లమెంటు నుంచి పోటీలో ఉన్న బిజెపి, బిఆర్ఎస్ అభ్యర్థులు ఇద్దరూ కూడా దొంగలేనని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రివర్యులు, మెదక్ పార్లమెంట్ ఇన్చార్జి కొండా సురేఖ అన్నారు. ఈ ఇద్దరు వ్యక్తులని ఎంపీ ఎన్నికలలో గెలిపించాల్సిన అవసరం ఉన్నదా? అని ప్రశ్నించారు. పటాన్ చెరు పరిధి రామ చంద్రపురంలోని శ్రీ కన్వెన్షన్ హాలులో బుధవారం ఎన్ఎస్ యు ఐ ఆధ్వర్యంలో మెదక్ పార్లమెంట్ ఎన్నిక సన్నాహక సమావేశం రవీందర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్సీ, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూర్ వెంకట్, మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, సంగారెడ్డి జిల్లా డిసిసి ప్రెసిడెంట్ నిర్మల జగ్గారెడ్డి, పటాన్ చెరు ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, దుబ్బాక ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో వెంకట్రామిరెడ్డి ఎన్నో అవినీతి అక్రమాలకు పాల్పడి, పేదల పొట్టలు కొట్టాడన్నారు. నాడు అసలైన తెలంగాణ కోసం పోరాడిన వ్యక్తులను కాదని, వేరే వ్యక్తులకు బిఆర్ఎస్ అన్నింట్లో అవకాశాలు ఇచ్చిందని విమర్శించారు. నాడు కాంగ్రెస్ ప్రభుత్వం దేవాదుల, ఎస్సారెస్పీ, శ్రీశైలం డ్యాముల రూపకల్పన వల్లే జిల్లాల్లో పంటలు పండుతున్నాయి అన్నారు. అసెంబ్లీకి రానటువంటి మాజీ సీఎం కేసీఆర్ ఎన్నికలు రావడంతోనే బయటకు వచ్చారని ఆరోపించారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి ఎంపీ అభ్యర్థి నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించాలని పార్టీ నాయకులు కార్యకర్తలను ఆమె కోరారు.

**ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మాట్లాడుతూ**

ప్రతి ఒక్కరూ సైనికుల వలె పనిచేసి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధును గెలిపించాలని పిలుపునిచ్చారు. మెదక్ నుంచి బిఆర్ఎస్, బిజెపి తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులు ఇద్దరు ఒకటేనని అన్నారు. బిజెపి అభ్యర్థి రఘునందన్ రావుకు కలిసి వచ్చేందుకు ఉద్దేశపూర్వకంగానే వెంకట్రామిరెడ్డిని బీఆర్ఎస్ బరిలో దించినట్టు చెప్పారు. పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గత పొరపాట్లను సరిదిద్దుకొని ముందుకు పోయి ఈ ఎన్నికల్లో సత్తా చాటాలని అన్నారు. ఎన్నికలు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, తద్వారా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు గెలుపునకు కృషి చేయాలని సూచించారు.



# వరంగల్ పార్లమెంట్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తా

- అరూరి రమేష్.

**విశాలభారతి, తొర్రూరు:**

దేశం సుభిక్షంగా. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలంటే 3వసారి నరేంద్ర మోడీ ప్రధాని కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని, అందుకు పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాల్సిన అవసరం ఉందని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ పిలుపునిచ్చారు. బుధవారం తొర్రూరు లో స్థానిక వెంకటేశ్వర కళ్యాణ మండపంలో తొర్రూరు అర్బన్, రూరల్, పెదవంగర మరియు రాయపర్తి మండలాల బిజెపి పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూగత పది సంవత్సరాల పాలనలో అవినీతి లేని పాలనను అందించి అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చిన ఘనత మన ప్రధాని నరేంద్ర మోడీకి దక్కుతుందన్నారు. గతంలో ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహించినవారు ఈ ప్రాంత అభివృద్ధికి ఎలాంటి కృషి చేయకపోయినా ఈ ప్రాంత అభివృద్ధికి మోడీ కృషి చేశారని, ఈసారి తనను ఆశీర్వదించి గెలిపిస్తే ప్రధాని మోదీ గారి ఆధ్వర్యంలో వరంగల్ అభివృద్ధికి కృషి చేస్తానని అందులో భాగంగా మామునూరు విమానాశ్రయం, వరంగల్ ఏనుమాములలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ, పాలకుర్తిలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ తో పాటు మోడల్ పార్లమెంట్ నియోజకవర్గంగా అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇస్తున్నట్లు చెప్పారు. ప్రజల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తిగా, నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకొని, ఈ ప్రాంత అభివృద్ధిలో తన వంతు కృషి చేసేందుకు మీ ఆశీర్వాదాలు అందించాలని కోరారు.రాయపర్తి మాజీ ఎంపీపీ నాగపురి రాంబాబు, తొర్రూరు పట్టణానికి చెందిన చలువాది సత్యనారాయణ,కేవ్ సింగ్ ,లతో పాటు మరికొంత మంది పార్టీ లో చేరారు. పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు మార్తినేని ధర్మారావు,వన్నాల శ్రీరాములు, డాక్టర్ టి రాజేశ్వరరావు, మానుకోట జిల్లా అధ్యక్షులు వైవీ రావు,, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్ రెడ్డి,మురళీధర్ గౌడ్, కుమారస్వామి, కోటేశ్వర్, మురళీ, మనోహర్, తిరుపతి రెడ్డి, దామోదర్ రెడ్డి,ధర్మారపు వెంకన్న, కొలుపుల శంకర్, పల్లె కుమార్,సాయిని ఝాన్సీ,రచ్చ కుమార్, నరేందర్, పులేందర్, అలిసేరి రవిబాబు, వడ్లకొండ రవి, బొచ్చు సురేష్, పైండ్ల రాజేష్, మంగళపల్లి యాకయ్య,గడల శేఖర్,, గట్ల భరత్, కాగు నవీన్, గంధం రాజు, విజయ్ కుమార్, రాజకుమార్, జగదీష్, శ్రీనాథ్, శ్రీనివాస్, నాగేష్, సంతోష్, శివ,రాజు, అనిల్,శ్రవన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాజేష్ యాదవ్

**తొర్రూరు,విశాలభారతి:**

యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పట్టణవాసి బసన బోయిన రాజేష్ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అయ్యప్ప రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. రాజేష్ యాదవ్ గత కొంతకాలంగా కాంగ్రెస్ యువజన విభాగం మండల నాయకునిగా పార్టీ పటిష్టతకు కృషి చేశారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి కి మద్దతుగా యువతను కూడగట్టడంలో రాజేష్ పాత్ర కీలకమైంది. యూత్ ను కాంగ్రెస్ వైపు ఆకర్షించడంలో సఫలీకృతుడయ్యారు.

ఈ సందర్భంగా రాజేష్ యాదవ్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ యువజన విభాగం జిల్లా కార్యదర్శిగా నియమించడం తన బాధ్యతను పెంచిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకు వెళ్తానని, యువత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు.

పాలకుర్తి నియోజకవర్గం లో యువజన కాంగ్రెస్ బలోపేతానికి పాటు పడతానని తెలిపారు.

తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి, కాంగ్రెస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు అయ్యప్ప రెడ్డి,మాజీ టీపీసీసీ సభ్యుడు కె.నిరంజన్ రెడ్డి,జిల్లా నాయకులు హనుమాండ్ల తిరుపతి రెడ్డి, జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.





# అల్లా దీవెనలు అందరిపై ఉండాలి


- ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు ఫలించాలి
- ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకలు
- ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ బ్లాక్ ఉపాధ్యక్షులు వెచ్చ సందీప్ కుమార్ & షేక్ అమీన్

**పాలకవీడు,విశాలభారతి:**

ఆ అల్లా దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు చేసే ఉపవాస దీక్షలు ఫలించాలని వెచ్చ సందీప్ కుమార్, షేక్ అమీన్.అన్నారు. బుధవారం పాలకవీడు మండల కేంద్రంలోని జాన్ పహాడ్ మజీద్ లో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి మాట్లాడారు. సమాజానికి ఉపయోగపడే అల్లా బోధనలను ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకలు అన్నారు. అల్లా బోధనలు సమాజానికి ఆదర్శమైనవన్న సమాజం బాగుండాలని ప్రకృతి కరణించాలని ముస్లిం సోదరులు చేస్తున్న కటోర ఉపవాస దీక్షలు విజయవంత కావాలని ఆకాంక్షించారు. ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైన పెద్దదిగా భావించే రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో సంతోషంగా కలిసిమెలసి జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పిడమర్తి ప్రేమ్ కుమార్, సాంబయ్య,ముస్లిం మత పెద్దలు షేక్ బాల సైదా, షేక్ పీర్ సాహెబ్,షేక్ సైదులు, గన్నే సైదా , తదితరులు పాల్గొన్నారు.

# అమ్మాయితో బ్రేకప్‌తో యువకుడు ఆత్మహత్య

## తండ్రినుద్దేశించి నాన్నా నన్ను క్షమించండి అని లేఖ



**విశాలభారతి, క్రైం:**

ఎంతో ఇష్టంగా ప్రేమించిన అమ్మాయితో బ్రేకప్ అయిందని తట్టుకోలేక ప్రాణాలు తీసుకున్నాడో యువకుడు. శివమ్ భాట్నాగర్ (25) అనే యువకుడు తన గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటన హరియాణాలోని గురుగ్రామ్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ ఘటనకు ముందు యువకుడు మంగళవారం సాయంత్రం 6.45గంటల సమయంలో తన తండ్రినుద్దేశించి ఆకాశ్ అనే స్నేహితుడికి సూసైడ్ నోట్‌ను పంపాడు. అందులో 'నాన్నా.. నన్ను క్షమించండి.. నా జీవితాన్ని ముగించాలనుకుంటున్నా' అని పేర్కొన్నట్లుగా పోలీసులు తెలిపారు. తన ఫ్రెండ్ పంపించిన లేఖను చూసిన యువకుడు తీవ్ర ఆందోళనకు గురై జరిగిన విషయాన్ని శివమ్ తండ్రి సంజయ్ భాట్నాగర్‌కు ఫోన్ చేసి చెప్పాడు. జాకాబ్‌పురలోని ఓ ఆలయంలో అర్చకుడిగా పనిచేస్తున్న ఆయన.. హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకున్నారు. శివమ్ ఉండే గది తలుపులను బద్దలుకొట్టి చూడగా సీలింగ్ ఫ్యాన్‌కు కుమారుడు విగతజీవిగా వేలాడుతుండటం చూసిన ఆ తండ్రి బోరున విలపించారు. కిందకు దించి ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే శివమ్ మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. తన కొడుకు ఆత్మహత్యకు యువతి, ఆమె మరో స్నేహితుడే కారణమంటూ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో సంజయ్ పేర్కొన్నారు. శివమ్ మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు యువతితోనే మాట్లాడాడని, ఆ తర్వాతే ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులకు తెలిపాడు. అతడు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. యువకుడి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించినట్లు వెల్లడించారు.

# అల్పాహారంలో బల్లి ప్రత్యక్షం

■ ఆందోళనల వ్యక్తం చేసిన విద్యార్థులు



**సికింద్రాబాద్, విశాలభారతి:** ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎడ్యుకేషన్ కళాశాల మెస్ లో బుధవారం ఉదయం అల్పాహారం అరగిస్తున్న వెళ ఒక విద్యార్థి ప్లేట్ లో బల్లి రావడంతో విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. చీఫ్ వార్డెన్ కార్యాలయం కు వెళ్లగా ఆ మెస్ మా పరిధిలోకి రాదని చీఫ్ వార్డెన్ చెప్పడం విద్యార్థులు వెను దిరిగారు. విద్యార్థుల డిమాండ్ ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో మెస్ లో పనిచేస్తున్న 4 ఉద్యోగులను బదిలీ చేశారు. ఇలా బల్లి అల్పాహారం లో వస్తే మా ఆరోగ్యానికి జరగరానిధి జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఓల్డ్ హాస్టల్ సమస్యలు ఉన్నాయి. ప్రిన్సిపాల్ రవీందర్ కె మూర్తి ఇది పాత హాస్టల్ విద్యార్థులు కొన్ని సమస్యలు ఎదుర్కొంటున్నారు. వీసీ దృష్టికి తీసుకు వెళ్ళాము. త్వరలోనే ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచిస్తున్నట్లు ప్రిన్సిపాల్ చెప్పారు.మెస్ కేర్ టేకర్స్ ఇతర బాధ్యతలు ఉన్నాయని సమస్యలు పరిష్కరానికి కృషి చేస్తామని తెలిపారు.

# విప్లవ కళారంగ యోధుడు కానూరి

■ తెలుగు కళారంగం ఉన్నంత కాలం బ్రతికే వుంటాడు
■ కవి రచయిత జీవన్



**బయ్యారం, విశాలభారతి:** విప్లవ కళారంగంలో భీష్ముడుగా పేరు గాంచిన యోధుడు కానూరి వెంకటేశ్వరరావు సృష్టించిన కళారూపాలు ప్రజలలో చైతన్య జ్వాలలు రగిలించాయని, ప్రజారచయితల సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి, ప్రముఖ కవి, రచయిత జీవన్ అన్నారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో ఆసంస్థ రాష్ట్ర అధ్యక్షుడు వేణు అధ్యక్షతన బయ్యారం గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన కానూరి 9వ, వర్ధంతి సభలో జీవన్ ప్రధాన వక్తగా హాజరై ప్రసంగించారు. జీవన్ ప్రసంగిస్తూ కానూరి కళల కార్ఖానా లాంటి వాడని, ప్రతిపోరాటాన్ని కళారూపంగా మలిచి సమాజానికి అందించిన గొప్ప వ్యక్తని, ఆయన సృజించని రంగం లేదని, ఆయన సృష్టించిన కళారూపాలు సజీవంగా సమాజం ముందున్నాయని అన్నారు. శ్రీకాకుళ సాయుధ పోరాటం నుండి గోదావరి లోయ రైతాంగ పోరాటం వరకు ఎమర్జెన్సీ చీకటి పాలన మొదలు ప్రభుత్వాల నిరంకుశ పాలన వరకు రాజ్యహింసని చీల్చి చెండాడుతూ ప్రజా పోరాటాలను ఎత్తిపడుతూ అనేక రకాల పాటలు రాయటం తో పాటు అద్భుతమైన కళా రూపాలను రూపొందించి స్వయంగా ఊరూరా ప్రదర్శించాడని జీవన్ అన్నారు. నేడు మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఫాసిస్టు పునాదులను ముప్పై సంవత్సరాల ముందే కానూరి గుర్తించి రాముడో దేవుడో నీకిదేమి ఖర్మరో,రాజకీయ రొంపిలోకి నిన్నే లాగారురో" అంటూ వ్యంగ పాటలతో ప్రజలను జాగృతం చేశాడని అన్నారు. నోరులేని పీడితుల వైపు కవి, కళాకారుడు నిలబడాలని చెప్పిన కానూరి జీవిత కాలం పాటు అలాగే నిలబడ్డాడని అన్నారు. ఈ సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె గోవర్ధన్, కానూరి కూతురు అరుణ (బేబక్క), ఏపిటీఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి సి బాబురావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, పి ఓ డబ్ల్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఊకె పద్మ, అరుణోదయ జిల్లా అధ్యక్షుడు తారాచంద్, జిల్లా కార్యదర్శి చారి హరీష్‌లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు జడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ

**సూర్యాపేట, విశాలభారతి:**

రంజాన్ పండుగ సందర్బంగా ముస్లిం సోదరులకు, జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే ఐపిఎస్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపినారు. రంజాన్ త్యాగాలకు, మతసామరస్యానికి ప్రతీక అని అన్నారు. ప్రజలు అందరూ కలిసిమెలిసి ఉత్సవాలు జరుపుకోవాలని కోరినారు.



# తెల్లాపూర్ లో చలివేంద్రం ప్రారంభించిన కాట శ్రీనివాస్ గౌడ్

**పటాన్ చెరు,విశాలభారతి :** తెల్లాపూర్ మున్సిపాలిటీ తెల్లాపూర్ గ్రామంలోని ఏలియెన్ స్పేస్ స్టేషన్ వద్ద మంధాడ నరేందర్ రెడ్డి తన తండ్రి స్వర్గీయ మంధాడ రంగారెడ్డి జ్ఞాపకార్థంగా చలివేంద్రం ఏర్పాటు చేశారు. పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఎండల తీవ్రత రోజురోజుకూ పెరిగిపోతున్నదని నిత్యం పరిసర ప్రాంతాల నుంచి వివిధ పనుల కోసం ప్రజలు వస్తుంటారని, వారి దాహార్తిని తీర్చడానికి ఇలాంటి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. చలివేంద్రం ఏర్పాటు అభినందనీయమని, బాటసారులు దాహార్తిని తీర్చేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు.



# కానూరు వెంకటేశ్వరరావు తాతకు విప్లవ జోహార్లు

■ ఐఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి గంట నాగయ్య

**నూతనకల్, విశాలభారతి:** మండలంలో కామ్రేడ్ గునగంటి సత్యనారాయణ విజ్ఞాన కేంద్రం నందు కానూరి తాత చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి గంట నాగయ్య పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ కానూరు వెంకటేశ్వరరావు తాత 1916 సంవత్సరంలో కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా కోడూరులో జన్మించారు. చిన్నతనం నుంచే అభ్యుదయ భావాలతో పోరాటాల్లోకి వచ్చారని కామ్రేడ్ వెంకటేశ్వరరావు తాత జీవితాంతం ప్రజల్లో తిరుగుతూ ప్రజల కష్టాలను బాధలను పాటలుగా రాసి పాడి ప్రజలను చైతన్య చేశారు. 1977 ప్రాంతంలో ఎమర్జెన్స లో దున్నేవానికి భూమి కావాలని పోరాడిన అమరవీరులు పొట్ల రామ నరసయ్య, నీలం రామచంద్రయ్య లాంటి వాళ్ల జీవిత చరిత్రను బుర్రకథ రూపంలో రాసి పాడి ప్రజలకు వినిపించారు. 1967 లో జరిగిన శ్రీకాకుళం రైతాంగ పోరాటంలో అమరులైన కామ్రేడ్ అమరవీరుల చరిత్రను బుర్రకథ రూపంలో రచించి పాడి ప్రజలకు వివరించారు. శ్రీకాకుళంలో చెందినదిన రక్తము ఏరులై ప్రవహించే ,కొండవాగుల లోన అనే పాటలు పాడుతుంటే ప్రజలు కంటతడి పెట్టేవారు. తను వందలాది మంది కళాకారులను తయారు చేశారు. వేలాది గ్రామాల్లో తమ రచనల ద్వారా ప్రజలను చైతన్యం చేశారు. కార్యక్రమంలో ఐఎఫ్ టుయు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు, పార్టీ నాయకులు గడ్డం శ్రీను, చీమల నరేష్, ముప్పాని మధు, గడ్డం పాపయ్య ,పిల్లి లింగయ్య, ఉప్పల మణికుమార్, రవి,మేడి వెంకన్న, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# గుడి పడవ ఉగాది వేడుకలు నిర్వహణ

**సికింద్రాబాద్, విశాలభారతి:** సోమవంశ్ ఆర్య క్షత్రియ సమాజ్ మరియు మిత్రాంగన్ వారి ఆధ్వర్యంలో బుధవారం "గుడి పద్వ ఉగాది వేడుకలు" పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న మహారాష్ట్రీయులను ఒకే వేదికపైకి తీసుకురావడమే ఈ కార్యక్రమం లక్ష్యం వారు పేర్కొన్నారు.శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ అధ్యక్షుడు సీడీ. చవాన్ మాట్లాడుతూ. తెలంగాణ మరియు తెలుగురాష్ట్రల్లో ఉన్న మహారాష్ట్ర ప్రజలను ఒక వేదిక పైకి తీసుకు వచ్చి కలిసి మెలిసి ఐక్యతతో సామాజ్ యొక్క అభివృద్ధి చేస్తు , సంస్కృతి సంప్రదాయలను సంరక్షణ కోసం పాటు పడాలని సీడీ చావాన్ పేర్కొన్నారు. ఉగాది పండుగ మన భారతీయ సంస్కృతి సంప్రదాయలతో పాటుగా ప్రకృతి యొక్క విశిష్టలను తెలియపస్తోంది అన్నారు.కార్యక్రమంలో రేణుకా చవాన్, ఉషా దిల్లికర్, వనిత, ఉమా, ఉమా కాంబ్లే, సునైనా, బేబీ శంక్‌పాల్, గణేష్, అని0త పాల్గొన్నారు.



# మేడిపల్లిలో పర్యటించిన కేటీఆర్

■ ఫోన్ టాపింగ్ పై పెట్టిన శ్రద్ధ వాటర్ ట్యాంకుల పై పెట్టాలి
■ నీ ప్రభుత్వాన్ని కూలగొట్టేది నల్లగొండ ఖమ్మం బాంబులే

**మేడిపల్లి : విశాలభారతి:** ఉగాది పచ్చడిలో ఉన్న ఆరు రుచులు మాదిరి జీవితంలో కూడా అన్ని ఉంటాయి. ఫోన్ ట్యాపింగ్ పై పెట్టిన శ్రద్ధ వాటర్ ట్యాంక్ లపై పెట్టాలని , రాష్ట్రంలో నీళ్ళు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని , కేంద్రంలో రాహుల్ ఒక మాట చెబితే ,రాష్ట్రంలో రేవంత్ మరో మాట చెపుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. ఈ సందర్బంగా మేడిపల్లి మండలంలో బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కి మద్దతుగా ఉమ్మడి ఘట్కేసర్ మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, మేయర్లు జక్క వెంకట్ రెడ్డి, సామల బుచ్చిరెడ్డి, బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, పీర్జాదిగుడా, బోడుప్పల్, పోచారం, , ఘట్కేసర్ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కేటీఆర్ మాట్లాడుతూ...: కొందరు నాయకులు పార్టీ మారుతున్నారని కానీ కార్యకర్తలు మాత్రం బీఆర్ఎస్ పార్టీని నమ్ముకునే ఉన్నారని, వారికి తాము అండగా ఉంటామని అన్నారు. 10 సంవత్సరాలు తెలంగాణ ప్రజల కోసం కేసీఆర్ ఎంతో చెశారని, కానీ ప్రజలు మార్పు కోసం కాంగ్రెస్ కు అవకాశం ఇస్తే అరచేతిలో వైకుంఠాన్ని చూపించారని విమర్శించారు, 420 హామీలు ఇచ్చి ఇప్పటి వరకు రైతులకు ఏమీ చేయలేదని ,మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, రైతు ఋణ మాఫి ఎక్కడకు పోయిందని స్కాములు ,ట్యాపింగులు అంటూ కాలం వెల్లబుచ్చుతున్నారు కానీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని వ్యాఖ్యానించారు.



# జ్యుయలరీ షాప్ లో చోరీ

**గరిడేపల్లి, విశాలభారతి:** గుర్తు తెలియని వ్యక్తులు జ్యుయలరి షాప్ లో చోరీ చేసిన సంఘటన బుధవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామం సెంటర్ లో గల లక్ష్మి శ్రీనివాస జ్యుయలరీ నందు జరిగింది. స్థానిక ఏస్ ఐ ఈట సైదులు బంగారు రాజేష్ కి చెందిన జ్యుయాలరి షాప్ లో లిపిన వివరాల ప్రకారం బుధవారం తెల్లారు జామున 02.00 గంటల సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు బంగారు షాప్ యొక్క షట్టర్ ను మరియు తాళం ను పగులగొట్టి చిన్న షట్టర్ ను లేపి షో కేస్ ట్రై లో ఉన్న నాలుగు జతల బంగారం మాటిలు మరియు ఉంగరాలు, కొంత మొత్తంలో వెండి, కౌంటర్ లో ఉన్న నగదు Rs. 40,000 చోరీ చేశారని అన్నారు. వీటి మొత్తం విలువ Rs 2,60,000 ఉంటుందని బాధితుడు బంగారు రాజేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్ట్ చేయడం జరుగుతుందని యస్ ఐ ఈట సైదులు తెలిపారు.కాగా సంఘటన స్థలాన్ని హుజూర్ నగర్ సి ఐ చరమందరాజు, క్లూస్ టీమ్ సంధర్శించనట్లు తెలిపారు.



# ఈటెల రాజేందర్ ప్రచార హోరు

■ మంగళ హారతులతో బ్రహ్మరథం పట్టిన జనం

**సికింద్రాబాద్, విశాలభారతి:** కంటోన్మెంట్ మల్కాజ్గిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచిన టిఆర్ఎస్ అభ్యర్థి ఈటల రాజేందర్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గం అన్నా నగర్ లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈటెల రాకతో స్థానిక వార్డులోని దారులు జనంతో కితకిటలాడాయి. సుమారు 5 వేల పై చిలుకు జనం రోడ్ల పైకి వచ్చి ఈటలకు స్వాగతం తెలిపారు. మహిళలు భారీ ఎత్తున తరలిరాగా, మంగళ హారతులతో ఈటలకు స్వాగతం పలికారు. రసూల్ పుర చౌరస్తా నుండి సాగిన ఈ ప్రచారం, అన్నా నగర్ లోని తెలంగాణ విగ్రహం వద్ద ముగిసింది. ఓటర్లకు అభివాదం చేసిన ఈటల మాజీ మంత్రిగా కంటోన్మెంట్ నియోజకవర్గానికి చేసిన సేవలను స్థానిక ఓటర్లకు గుర్తు చేశారు. బిజెపి కేంద్రంలో అధికారంలోకి రావలసిన అవసరం ఉందిని, కేంద్రంలో మోడీకి పట్టం కట్టాల్సిన ఆవష్యాకతను ప్రజలకు వివరించారు. స్థానిక నేతగా తమకు అందుబాటులో ఉండి అన్ని విధాలుగా సహకారం అందిస్తా అని హామీ ఇచ్చారు. కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధి జరగాలంటే కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీతోనే సాధ్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు పరశురాం,బోర్డ్ నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ, మాజీ బోర్డు సభ్యులు బానుక మల్లకార్జున్,కేశవ రెడ్డి, శ్రీనివాస్,వార్డ్ రెండు బీజేపీ నేత కనకరాజు తదితరులు పాల్గొన్నారు.





# సిగ్నేచర్ ఐఏఎస్ అకాడమీ"ని ప్రారంభించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ ..

■ మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్

**మేడిపల్లి,విశాలభారతి:**
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఉప్పల్ డిపో వద్ద గల చెన్నారెడ్డి ఎన్క్లేవ్ లో నూతనంగా ఏర్పాటుచేసిన "సిగ్నేచర్ ఐఏఎస్ అకాడమీ"ని స్పీకర్ గడ్డం ప్రసాద్ ,కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ నిర్మాణంలో చట్ట సభలతో పాటు చట్టసభలు రూపొందించిన చట్టాలను అమలుపరిచే ఐఏఎస్, ఐపీఎస్ ల పాత్ర ఎంతో కీలకమన్నారు.

ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి, కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్, సింగిరెడ్డి పద్మ రెడ్డి,శేఖర్ రెడ్డి, సీసా వెంకటేష్ గౌడ్,సుమన్ నాయక్,సీనియ్ నాయకులు దర్గా దయాకర్ రెడ్డి,కార్పొరేటర్ బచ్చ రాజు,కుమార్,దర్గా సుధాకర్,తదితరులు పాల్గొన్నారు

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మేయర్



**మేడిపల్లి, విశాలభారతి:** రంజాన్ పర్వదినం (ఈద్ ఉల్ ఫితర్) సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ముస్లిం సోదరసోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షల మాసం క్రమశిక్షణ, ఆధ్యాత్మిక చింతన, దాతృత్వం,ప్రేమ, క్షమ,దయ,ఉపకారం, సోదరభావం, ఐక్యతను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. పవిత్ర ఖురాన్ అవతరించిన మాసంలో ముస్లింలు ఉపవాసాలు ఉంటూ ఆధ్యాత్మిక చింతనతో ప్రత్యేక ప్రార్థనలు, దానధర్మాలు చేస్తుంటారన్నారు.తెలంగాణ సమాజం "గంగా, జామునా తహజీబ్" మత సామరస్యానికి ప్రతీక అన్నారు. ముస్లింలు తమ ఉపవాస దీక్షలు విరమించి భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి రంజాన్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# ఉప ఎన్నికల్లో సానుభూతి పనిచేయదు

■ బానుక మల్లికార్జున్



**సికింద్రాబాద్ కంటోన్మెంట్, విశాలభారతి:** కంటోన్మెంటు నియోజకవర్గం పై పూర్తి అవగాహన ఉన్న అభ్యర్థి ఉప ఎన్నికల భరిలో నిలుస్తారని బోర్డు మాజీ ఉపాధ్యక్షులు బానుక మల్లికార్జున్ స్పష్టం చేశారు. ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి 25 వేల మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గం పై పూర్తి అవగాహనతో పాటు, పట్టున్న అభ్యర్థి పోటీలో ఉంటారని వివరించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇటు అసెంబ్లీలో, అటు కేంద్రంలో గళం విప్పే నాయకులు పోటీలో ఉంటారని వివరించారు.మరో వైపు కంటోన్మెంట్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక రావడం బాధాకరం, దురదృష్టకరమని స్పష్టం చేశారు. బీజేపీకి రాష్ట్రంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం కు జరుగుతున్న ఉపఎన్నిక ఒక ఎత్తు అయితే, దేశవ్యాప్తంగా పార్లమెంటుకు జరుగుతున్న ఎన్నికలు మరొక ఎత్తు అని ఆయన పేర్కొన్నారు. ఇక మల్కాజ్గిరి పార్లమెంట్ నుండి పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ మూడు లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపు తధ్యమన్నారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో సానుభూతి పని చేయదని కొట్టిపారేశారు, రంగులు మార్చే ఊసరవెల్లి లాగున పార్టీలు మారుతున్న నేతకు ప్రజలు బుద్ధి చెబుతారని జోస్యం చెప్పారు. మాజీ మంత్రి కేటీఆర్ పై ఆయన ధ్వజమెత్తారు. కేటీఆర్ వ్యాఖ్యలు అవగాహన లేమికి నిదర్శనమని దుయ్యాబట్టారు. జైశ్రీరామ్ నినాదం ఆహారం అన్నం పెట్టకపోవచ్చు కానీ. బీజేపీ నేతలు కార్యకర్తల్లో ఉన్నభక్తిని చాటుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బానుక మల్లికార్జున్ తో పాటు బిఎన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నేర నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట
- మెరుగైన సమాజం కొరకు సిసిటీవీల ఏర్పాటు చేసుకోవాలి
- జిల్లాలోని అన్ని ప్రాంతాలలో సిసి కెమెరాల ఏర్పాటే లక్ష్యం



**నల్లగొండ, విశాలభారతి:** నేర నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం అని నల్లగొండ యస్.పి చందనా దీప్తి ఐపిఎస్ అన్నారు. ఈ సందర్భంగా యస్.పి మాట్లాడుతూ మెరుగైన సమాజ నిర్మాణం కొరకు సిసిటివి కెమెరాల ప్రాముఖ్యత చాలా అవసరమని,జిల్లాలో అన్ని ప్రాంతాలలో ప్రతి చోటా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అప్పుడే నేర నియంత్రణకు అరికట్టవచ్చని అన్నారు. జిల్లా పరిధిలోని పోలీసు శాఖ తీసుకుంటున్న సిసి కెమెరాల ఏర్పాటుకు సహకరిస్తూ ప్రతి గ్రామాలలో, పట్టణాలలో, వ్యాపార సముదాయాలు, రహదారి కూడలిలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసేలా దాతలు ముందుకు రావాలని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతికతతో సిసి కెమెరాలు అందుబాటులోకి వస్తున్నాయని, వీటిని ప్రతి ప్రాతంలో ఏర్పాటు చేయడం ద్వారా నేర రహిత సమాజాన్ని నిర్మించడంలో సిసి కెమెరాలు కీలకంగా మారుతున్నాయని, అనేక కేసులును ఛేదించడంలో, దొంగతనాలు, రోడ్డు ప్రమాదాల మరియు ఇతర నేరాలు జరిగినప్పుడు సిసి కెమెరాల ద్వారా నిందితులను గుర్తించి బాధితులకు న్యాయం చేయడం జరిగిందని అన్నారు. ప్రతి గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని కోరారు.

# అన్ని మతాలను గౌరవించే పార్టీ కాంగ్రెస్

- మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి



**సూర్యాపేట, విశాలభారతి :** అన్ని మతాలను గౌరవించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలతో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక అని మాజీమంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాశింపేట 4వ వార్డ్ లోని హక్స మసీద్ లో రంజాన్ మాసం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ చేసి ఇఫ్తార్ విందులో పాల్గొని ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు రోజ విడిపించారు. అనంతరం వారు మాట్లాడారు 14 శాతం సూర్యాపేటకు వచ్చే నిధులను మైనార్టీలకు కేటాయిస్తామన్నారు. రాష్ట్రంలో అన్ని మతాలకు స్వేచ్ఛాయుత వాతావరణాన్ని కాంగ్రెస్ పార్టీ కల్పించిందని, ఎవరెన్ని దుష్ప్రచారాలు చేసిన హిందూ ముస్లిం భాయి భాయి అనే నినాదంతోనే ముందుకు సాగాలని, కాసింపేట గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆదరించిన విధంగానే, రాబోయే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కమిటీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, స్థానిక కౌన్సిలర్ జాటోతు లక్ష్మీమకట్ లాల్, 4వ వార్డ్ ఇంచార్జి ధారవత్ నాగునాయక్,పులిప్ దాస్,సలీంఅప్ ఖాన్,సిద్దిక్, జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ నసీరుద్దీన్, కాసిం అలీ,పాషి,నాగుల్,నజీర్ బాబా,బిక్షం,వెంకటాచారి, దుర్గయ్య, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

- జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావు

**సూర్యాపేట, విశాలభారతి:** జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ యస్ వెంకట్రావు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. నెలవంక రాకతో ప్రారంభమైన రంజాన్ మాసం మళ్లీ నెలవంక దర్శనంతో ముగుస్తుందని అన్నారు. నెల రోజులు పాటు ముస్లింలు రోజా పాటిస్తారని, దాతృత్వం, ధార్మిక చింతనే పవిత్ర రంజాన్ మాసమని ఆయన తెలిపారు. ముస్లింల పవిత్ర గ్రంధం ఖురాన్ అవతరించిన రంజాన్ మాసమును ముస్లింలు ఎంతో పవిత్రంగా భావిస్తారని ఈ పవిత్ర మాసంలో ఉపవాస దీక్షలు, ఆధ్యాత్మిక చింతన, దాన ధర్మాలు చేస్తారన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. భక్తి శ్రద్ధలతో ముస్లిం ప్రజలు పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆయన తెలిపారు.



# పైపు పగిలి వృధాగా పోతున్న నీరు

- పట్టించుకోని గ్రామపంచాయతీ కార్యదర్శి

**మరిపెడ, విశాల భారతి**: గుండెపూడి గ్రామంలో సుబ్బులేడుకు వెళ్లే ,దారి పక్కన తాళ్ల చంద్రయ్య ఇంటి ముందు గేట్ వాలు అమర్చారు. అవే గేటు వాలు లీకేజీలతో నెలలు గడుస్తున్న, పనులు చేయడం లేదు పలుదపాలలో చెప్పిన పట్టించుకునే వారు లేరు. ఓ పక్క గ్రామంలో కొన్ని బజార్లలో నీళ్ల ఒత్తిడి ఉన్న, మరోపక్క లీకేజీలు మరమ్మతులు చేయడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. నీరు వృధాగా అర ఇంచు పైగా పైపు పగిలి రోడ్డుపై నీరు వృధాగా పోతుంది.రహదారి పక్కన చేరి బురదగా మారి , స్థానికుల రాకపోకలకు వాహనాలకు ఇబ్బందిగా మారుతుంది. ఇకనైనా ఈ మరమ్మతులు చేయాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. ప్రభుత్వం మారిన కానుండి గ్రామంలో మురుగునీరు సైడ్ కాలవలో మట్టి లీకేజీ పనులు ఎక్కడివి అక్కడే ఉన్నాయని బీచింగ్ పౌడర్ సైడ్ డ్రైనేజీలో చల్లమని ప్రజలు చెప్పిన పట్టింపే లేదు. విపరీతమైన దోమలు ఉండడంతో పలుదపాలలో దోమల మందు స్ప్రే చేయమని కార్యదర్శి కి చెప్పిన పట్టించుకోలేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. స్పెషల్ ఆఫీసర్ అయినా గ్రామంలో లీకేజీ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.




# రంజాన్ కానుక అందజేత

- జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య

**సూర్యాపేట, విశాలభారతి**: ముస్లింలు జరుపుకునే అతిపెద్ద పండుగ రంజాన్ సందర్భంగా సూర్యాపేట జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య నిరుపేద ముస్లిం కుటుంబాలకు రైస్ బ్యాగులను రంజాన్ కానుకగా సహాయం చేయడంతో ఆవాజ్ సూర్యాపేట జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి షేక్ జహంగీర్ బుధవారం నాడు స్థానిక 40 వ వార్డు చంద్రన్నకుంట మసీదు సమీపంలోని తన నివాసంలో 80 మంది పేద ముస్లింలకు రైస్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షేక్ జహంగీర్ మాట్లాడుతూ తాము అడిగిన వెంటనే పేద ముస్లింలకు బియ్యం ఇచ్చిన ఇమ్మడి సోమనర్సయ్య కు ధన్యవాదములు తెలియజేశారు. రంజాన్ మాసంలో సేవా కార్యక్రమాలు చేసే వారికి అల్లాదీవెనలు వుంటాయని అన్నారు. తమకు సహకరించిన జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు మీలా వంశికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ సైదులు, అబ్దుల్ అజీజ్, సయ్యద్ షాకేత్, ముస్లిం మహిళలు పాల్గొన్నారు.



# ఇష్టానుసారంగా మట్టి తరలింపు

- అడ్డుకున్న యువకులు

**మరిపెడ, విశాలభారతి:** పట్టణ శివారులోని నల్లచెరువు మట్టిని అక్రమంగా తరలిస్తుండడంతో పట్టణ యువకులు బుధవారం అడ్డుకున్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, రైతుల పేరుతో వ్యవసాయ పొలాలకు మట్టి తరలింపు అనుమతులు పొంది, అక్రమంగా ఇటుక బట్టీలకు మట్టిని డంపు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే జాతీయ రహదారికి ఇరువైపులా పదుల సంఖ్యలో వెలసిన అక్రమ ఇటుక బట్టీలతో పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. గతంలోనూ ఇటుక బట్టీల నిర్వహకులు భారీగా నల్లచెరువులోని మట్టిని అక్రమంగా తరలించి డంపు చేశారని గుర్తు చేశారు. అప్పుడు డంపు చేసిన మట్టి ఖాళీ అవుతుండడంతో ఇటుక బట్టీల నిర్వహకులు మట్టి తరలింపునకు ఇలా తెర తీశారని మండిపడ్డారు. ఇట్టి అక్రమ ఇటుకబట్టీ పరిశ్రమలపై అధికారులకు ఎన్నిసార్లు పిర్యాదుచేసినా గానీ ఫలితం లేదని ఆందోళన వ్యక్తం చేశారునల్లచెరువులో నీరు ఉంటే మట్టిని తరలించేందుకు వీలుపడదని గుర్తించిన కొందరు అక్రమార్కులు చెరువుకు వచ్చే ఎస్సారెస్పీ జలాలను నిలిపివేయడం దుర్మార్గమన్నారు.గతంలో ఎన్నడూ లేనివిధంగా మట్టి కోసం నల్లచెరువును ఎండబెట్టి, రైతులకు సాగునీరు లేకుండా చేశారని ఆరోపించారు. మండలంలో అన్ని చెరువులకు సాగు జలాలు వస్తుండగా,నల్లచెరువుకు మాత్రమే సాగునీరు నిలిచిపోవడం దారుణమన్నారు.




# ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

- ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ ప్రదీప్

**రామన్నపేట, విశాలభారతి:** ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ఆరోగ్యాన్ని కాపాడుకొని, దేశాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని రామన్నపేట మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జూనియర్ సివిల్ జడ్జి ఏ. ప్రదీప్ అన్నారు. బుధవారం రామన్నపేట ఏరియా ఆసుపత్రికి లో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. వ్యాధి వచ్చాక చికిత్స చేయించుకోవడం కంటే వ్యాధి రాకుండా తీసుకునే జాగ్రత్తలే ముఖ్యమని ఆయన అన్నారు. కుటుంబ యజమాని అనారోగ్యంతో బాధపడుతుంటే ఆ కుటుంబం మొత్తం ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి పోతుందని, తద్వారా దేశ పురోభివృద్ధి కూడా జరగదని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ దురలవాట్లను విడనాడి కుటుంబ అభివృద్ధికి, దేశాభివృద్ధికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ న్యాయ విజ్ఞాన సదస్సులో రామన్నపేట ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్న, రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం డి మజీద్, సీనియర్ న్యాయవాదులు నరేందర్ రావు, జినుకుల ప్రభాకర్, ప్యానల్ అడ్వకేట్లు మామిడి వెంకట్ రెడ్డి, డేవిడ్, స్వామి డి సత్తయ్య, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జగతయ్య, మొగిలయ్య ప్రజలు పాల్గొన్నారు.



# నయీ మొద్దిన్ కు ఆర్థిక సాయం అందజేత

**చిట్యాల, విశాలభారతి:** రంజాన్ పండుగ సందర్భంగా చిట్యాల మున్సిపల్ పట్టణ కేంద్రానికి చెందిన నిరుపేద టాక్సీ డ్రైవర్ యం.డి నయీం మెద్దిన్ కు బీజేపీ రాష్ట్ర నాయకుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ రంజాన్ రూ.4వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంజయ్ దాస్ మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ కు ముస్లిం మైనారిటీలు మద్దతు తెలిపి గెలుపుకోసం కృషి చేయాలని ఈ కార్యక్రమంలో బిజెపి నల్లగొండ జిల్లా కార్యదర్శి బొడిగే అశోక్, పార్లమెంట్ ఎస్సి మొర్చా ఇన్చార్జి మాస శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కన్నెబోయిన మహలింగం యాదవ్, జిల్లా సీనియర్ నాయకులు చికిలమెట్ల అశోక్,నకిరేకల్ లీగల్ సెల్ కన్వీనర్ గుండాల నరేష్ గౌడ్ పాల్గొన్నారు.



# మెడికల్ కళాశాలకు శరీరదానం

- దానానికి అంగీకార పత్రం అందజేత

**కురవి, విశాలభారతి:** మరణానంతరం తన శరీరం సమాజానికి ఉపయోగపడాలని ముందుకు వచ్చి ఎందరికో స్ఫూర్తిగా నిలిచింది ఆమె, మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రానికి చెందిన పెండెం బచ్చమ్మ మరణానంతరం తన పార్థీవదేహాన్ని మహబూబాబాద్ మెడికల్ కళాశాలకు అందజేసేందుకు ముందుకు వచ్చింది. వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం ఉపయోగపడేందుకు తన మృతదేహం ఉపయోగపడుతుందని తెలుసుకున్న బచ్చమ్మ అంగీకార పత్రాన్ని తెలంగాణ నేత్ర, అవయవ, శరీర దాతల సంఘం జిల్లా కన్వీనర్ పర్కాల రవీందర్ రెడ్డి కి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మరణానంతరం నేత్రాలు, శరీరం , బ్రెయిన్ డెత్ అయిన వారి నుంచి అవయవాలు దానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ విషయంలో అవగాహన పెంచుకుని ఆపదలో ఉన్న వారికి పునర్జన్మను ప్రసాదించాలని కోరారు. బచ్చమ్మ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని, అందుకు సహకరించిన కుటుంబ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఎర్ర నాగేశ్వరరావు, రిటైర్డ్ ఉద్యోగి బాదె వెంకన్న, దాత కుటుంబ సభ్యులు గుంటి శశిరేఖ, సురేష్, శ్రీహరి, గజ్జెల కళ్యాణ్, చెల్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# సీపీఎం అభ్యర్థిని గెలిపించండి


**చిట్యాల, విశాలభారతి:** ప్రజా సమస్యలపై అవగాహన కలిగి ఉన్న భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి ఎం డి జహంగీర్ ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ విజ్ఞప్తి చేశారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం గ్రామంలో బుధవారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గత 35 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉంటూ రైతుల, కూలీల, మహిళల, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేసే జహంగీర్ ను పార్లమెంటుకు పంపించాలని కోరారు. అవకాశవాద, అవినీతికర పార్టీల అభ్యర్థులను ఈ ఎన్నికల్లో ఓడించి, కమ్యూనిస్ట్ అభ్యర్థులను గెలిపించాలని నగేష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ చొప్పరి సంధ్యారాణి, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాలమాకుల అర్జున్, బొబ్బలి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా ఎన్ఎస్యూఐ ఆవిర్భావ దినోత్సవం

**శాలిగౌరారం ,విశాలభారతి:** మండల కేంద్రంలో ఎన్ ఎస్ యుఐ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రంలో మంగళవారం అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షుడు లోడెంగి మహేష్ ఆ సంఘం జెండాను ఎగురవేశారు. ఆనంతరం మహేష్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్ ఎస్యుఐ నాయకుల, కార్యకర్తలు, ముఖ్య పాత్ర పోషించారన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కూడా మరింత బలంగా పని చేసి భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ కుమార్ రెడ్డి గెలుపు కోసం పనిచేస్తామన్నారు. వంద రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల వైపు ప్రజలు ఉన్నారని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్కు ఘనమైన తీర్పు ఇస్తారని 14 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు స్థానాలు చేసుకుంటుందన్నారు. కార్యక్రమంలో ఎన్ ఎస్ యుఐ మండల ఉపాధ్యక్షులు కట్లకుంట్ల రమేష్, తుంగతుర్తి నియోజకవర్గ నాయకులు చిల్లెం శెట్టి సాయి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**డోర్నకల్, విశాలభారతి:** రంజాన్ పండుగను గురువారం జరుపుకోనున్న సందర్భంగా మహబూబాబాద్ జిల్లాతో పాటు రాష్ట్రంలోని ముస్లింలందరికీ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ బుధవారం ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజులు ఎంతో నిష్ఠతో ఉపవాసాలు ఉండి ఆకలిదప్పుల విలువ తెలుసుకొని.. పవిత్రంగా జరుపుకునే ఈద్ ఇదని పేర్కొన్నారు. సహనం, త్యాగం, జాలి, దయ, సేవాగుణాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలనే దృఢ సంకల్పంతో..పిల్లలు, యువతకు దిశా నిర్దేశం చేసిన మాసం ఇదని తెలిపారు. మహమ్మద్ ప్రవక్త (స) ఆదేశానుసారం.. అనాది నుంచి నేటి వరకు ఫిత్రా పేరిట ఆహారం, వస్త్రాలు, నగదు రూపంలో పేదలకు సాయం చేస్తూ వస్తోన్న సంప్రదాయం ఎంతో గొప్పదని డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ అభివర్ణించారు. అంతటా ఈద్గాలు, మసీదులలో ప్రత్యేక ప్రార్థనల నడుమ రంజాన్ పండుగను సంబరంగా జరుపుకోవాలని, ఈద్ ముబారక్ ఆత్మీయ శుభాకాంక్షలతో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.




# చెక్ పోస్టుల్లో గట్టి నిఘా ఉంచాలి

- సెక్టార్ అధికారుల పాత్ర కీలకం
- నల్గొండ జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ హరిచందన

**సూర్యాపేట, విశాలభారతి:** లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో నియమించిన అన్ని బృందాలు ఎన్నికల శిక్షణ అనంతరం ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలని నల్గొండ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ హరిచందన అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏ.ఆర్.ఓ లు, సెక్టార్ అధికారులు, నియమించిన బృందాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో సూర్యాపేట జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ తో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 13 నల్గొండ పార్లమెంట్ నియోజక పరిధిలో సూర్యాపేట,కోదాడ, హుజూర్ నగర్ అసెంబ్లీ సెగ్మెంట్స్ ఉన్నాయని అలాగే 14 భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గ పరిధి తుంగతుర్తి 6 మండలాలు ఉన్నాయని అన్నారు. ఎన్నికల నిర్వహణలో నియమించిన సెక్టార్ అధికారుల పాత్ర కీలకమని ఎన్నికల నిర్వహణలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రతి ఒక్కరు కూడా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా స్వీప్ కార్యక్రమంలు చేపట్టాలని సూచించారు. అదనపు కలెక్టర్లు ప్రియాంక, బి.ఎస్. లత, నల్గొండ ఆదనపు కలెక్టర్ శ్రీనివాస్, ట్రైనింగ్ ఐ పి ఎస్ రాజేష్ మీనా, ఏ.ఎస్.పి నాగేశ్వర రావు, సి.ఈ. ఓ అప్పారావు, డిఆర్డీఓ మధుసూదన్ రాజు, డి.ఎఫ్.ఓ తదితరులు పాల్గొన్నారు.



## ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ గా శ్రీనివాస్

**సిరికొండ, విశాల భారతి:**సిరికొండ మండల కేంద్రం లోని ఆదర్శ పాఠశాల ఏఫ్ఏసి ప్రిన్సిపాల్ గా పాల శ్రీ నివాస్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సంద ర్భంగా నూతన పదవి బాధ్యతలు చేపట్టిన ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ని ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రిన్సిపాల్ శ్రీనివాస్ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ... సిరికొండ ఆదర్శ పాఠశాల అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని, సిరికొండ ఆదర్శ పాఠ శాలలో మంచి ఉపాధ్యాయ బృందం చే విద్యాబోధన కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి పరామర్శ

■ డీసీసీ ప్రధాన కార్యదర్శి

**సిరికొండ, విశాల భారతి:**సిరికొండ మండలం గాడ్కోల్ గ్రామంలో ఇటీవల మరణించిన కాంగ్రెస్ కార్యకర్త రాజేశ్వర్ తండ్రి పెద్దరాజన్న కుటుంబాన్ని బుధవారం డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి పరిమర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుంటుంబానికి ఆర్థికసాయంగా 5000 రూపాయల ను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు బద్దం రామచందర్ రెడ్డి,సంతోష్ రెడ్డి, గొల్ల లింబాద్రి భానుచందర్, రమేష్ రెడ్డి, కోచర్ గంగారెడ్డి, భాస్కర్ రెడ్డి, బసంత్ రెడ్డి, కట్ట బాలయ్య, మేకల సుమన్, హన్మంత్, రాకేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## కంట మహేశ్వరుని ఆలయం వద్ద ఉగాది వేడుక

■ విరగొని సమ్మయ్య గౌడ్

**సైదాపూర్, విశాల భారతి:**మండలంలోని సోమారం గ్రామంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే గౌడ సంఘం అధ్యక్షులు వీరగోని సమ్మె గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా అధ్యక్షులు సమ్మ య్య గౌడ్ మాట్లాడుతూ ఉదయం 9:00 గంటలకు కార్యక్రమాలు ప్రారంభమయ్యాయని అన్నారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళధ్వని, వేదపారాయ ణం నిర్వహించరు. ఈ సందర్భంగా ఉదయం వేద పండితులు పంచాంగ శ్రవణం చేశారు. అనంతరం అష్టావధానం,పిల్లలతో తెలుగు వైతాళికులు వేషధా రణ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో పూజారి నాంపల్లి మల్లికార్జున్, వీరగోని కనకయ్య గౌడ్,దాసరపు సదానంద గౌడ్, దొనికెన వేణుగోపాల్ గౌడ్,పెరుమాండ్ల రాజబాబు గౌడ్, పైడిమల్ల కుమార్ స్వామి గౌడ్,వీరగోని శంకర్ గౌడ్,మహేందర్ గౌడ్,రమేష్ గౌడ్,రాజు గౌడ్,పం తాంగిరమేష్ గౌడ్,శేఖర్ గౌడ్,కాశపాక సదానందం ,అర్జున్ గౌడ్,నాని గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి యువమోర్చా పట్టణ అధ్యక్షుడిగా రాజు ఎన్నిక

**వనపర్తి,విశాల భారతి::** భారతీయ జనతా పార్టీ యువమోర్చా పదవి చాలా కీలకమైందని బిజెపి యువ మోర్చా జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ అన్నారు. బుధవారం బిజెపి జిల్లా కార్యాలయంలో యువ మోర్చా జిల్లా అధ్యక్షుని సమక్షంలో బిజెపి యువమోర్చా పట్టణ అధ్యక్షుడిగా రాజును ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడు తూ... భారతీయ జనతా పార్టీకి యువ మోర్చా ఒక వెన్నెముక లాంటిదని, యువతను చైతన్యం చేస్తూ రానున్న పార్లమెంటు ఎన్నికల భారతీయ జనతా పార్టీ కేటాయించిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేయాలి అన్నారు. యువతీ యువకులను జాతీయవాదంలో నడిపించి, పార్టీ



కోసం కష్టపడి పని చేయాలన్నారు. ఈ సమావేశం లో ఓ బి సి రాష్ట్ర అధికార ప్రతినిధి బి. శ్రీశైలం, బిజెపి పట్టణాధ్యక్షుడు బచ్చురామ్, యువ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మధు, విష్ణు కాంత్, తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే మెఘారెడ్డి

**వనపర్తి విశాల భారతి::** జిల్లా కేంద్రంలోని పీర్లగుట్ట సమీపంలో ఉన్న తిరుమల కాలనీలోని శివ రామాం జనేయ స్వామి దేవాలయాన్ని ఎమ్మెల్యే మెగారెడ్డి సందర్శించారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రానున్న శ్రీరామ నవమి సందర్భంగా చేయు సీతారాముల కళ్యాణం సంబం ధించిన వివరాలను దేవాలయ కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. గుడి నిర్మాణం అసంపూర్తిగా ఉందని పరిపూర్ణంగా నిర్మించేందుకు ఎమ్మెల్యే ప్రత్యేక నిధులను మంజూరు చేయించి, గుడి నిర్మాణం పూర్తి చేయిస్తానీ హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట నియోజ కవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, దేవాలయ కమిటీ సభ్యులు నందిమల్ల చంద్రమౌళి, కనకం మహేష్, రాఘవేంద్ర, చిన్న రాయుడు, నందిమల్ల మధు, కార్పెంటర్ శివ, నందిమల్ల నిఖిల్ చంద్ర, కాలనీ యువకులు మహిళలు పాల్గొన్నారు.

## చేపల పెంపకం..మునగ సాగుతో అధిక లాభాలు

■ నాబార్డ్ ఏజీఎం జయప్రకాష్




**చిగురుమామిడి, విశాల భారతి:**చేపల పెంపకం, మునగ సాగుతో అధిక దిగుబడులు సాధించవచ్చని నాబార్డ్ ఏజీఎం జయప్రకాష్ తెలిపారు. బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుంద రగిరి గ్రామంలో నాబార్డ్ సహకారంతో జనవికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి ఫిషరీస్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిట్ నాబార్డ్ ఏజీఎమ్ జయ ప్రకాష్ మాట్లాడుతు రైతులకు చేపల పెంపకంపైన, ఫార్మింగ్ సిస్టమ్ పైన చేపలు చాలా లాభం ఉంటుందని, మెంబెర్స్ పెంచుకున్న ఒక్కరికి రెండు వేయిల చొప్పున పెద్దమ్మ తల్లి ఫిషరీష్ ఏపిఓ మే పదిహేను వరకు ఐదు లక్షల మెంబెర్స్ షిప్ చేసుకుంటే మచింగ్ గ్రాంట్ నాబార్డ్ నుంచి వచ్చే బె నిఫిట్స్ పొందుతారన్నారు. అలాగే మంజీరా ఆక్వావా నుండి స్వామి దేవా మాట్లాడుతు చేపల పంట సంవ త్సరానికి రెండు పంటలుగా చేసుకోవచ్చని, తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం ఉంటుంది అని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మేడబోయిన తిరుపతి,జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి పి సంపత్ కుమార్,ముదిరాజ్ సంఘం ప్రెసిడెంట్ గందే సంతోష్, ఎఫ్ పి ఓ డైరెక్టర్స్ మేడబోయిన తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## కిడ్స్ పార్క్ స్కూల్లో రంజాన్ కిట్ల పంపిణి

**సిరికొండ, విశాల భారతి:**సిరికొండ మండలంలోని కిడ్స్ పార్క్ స్కూల్ ల్లో బుధవారం జాకీర్ హుస్సేన్, అసిఫ్ లు రంజాన్ కిట్ల పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కరస్పాండెంట్ జాకీర్ హుస్సేన్ మాట్లాడు తూ...ప్రతి సంవత్సరం ఈ రంజాన్ కిట్ల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. రంజాన్ అనేది ముస్లిం లకు ఎంతో పవిత్రమైన పండుగని, రంజాన్ నెలలో ముస్లిలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలో చేస్తారని, ఈ దీక్షలూ నెలరోజులపాటు చేసి నెలవంక చూసిన మరుసటి రోజు ఈద్ఉల్‌ఫితర్ పండుగగా జరుపుతారని, ఆరోజు ముస్లిం సోదరులు ఈద్గాల దగ్గర ప్రత్యేక ప్రార్థనలు చేసి, ఒకరికి ఒకరు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేస్తారని అన్నారు. అందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ సయ్యద్ అసిఫ్, పాఠశాల సిబ్బంది ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో మీడియా పాత్ర కీలకమైంది



**వనపర్తి విశాల భారతి :**పార్లమెంట్ ఎన్నికలు పా రదర్శకంగా, నిష్పక్షపాతంగా, శాంతియుతంగా నిర్వహించడంలో మీడియా పాత్ర చాలా కీలకమైం దని జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారాం తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని ఎన్ఐసీ హాల్లో జర్నలిస్టులకు ఎన్నికల ప్రవర్తనా నియమా వళి, ఎన్నికల్లో మీడియా పాత్ర గురించి వర్క్ షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, శాంతియుతంగా నిర్వహించడంలో మీడియా పాత్ర చాలా కీలకమైందని, జర్నలిస్టులందరూ ఎన్నికల ప్ర వర్తనా నియమావళిపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఎవరైనా నియమావళి ఉల్లంఘిస్తే వాటిని అధికారుల దృష్టికి తీసుకురావాల్సిన కీలక బాధ్యత మీడియాపై ఉంది అన్నారు. ఎన్నికల్లో విధులు నిర్వర్తించే ఎఫ్ఎస్టీ, ఎస్ ఎస్ టీ సహా ఇతర టీంల విధి విధానాల గురించి కూడా జర్నలిస్టులకు సవివరంగా తెలియజేశారు. అంతే కాక ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటనలకు సర్టిఫికేషన్ (ధ్రువీకరణ) జారీ చేసే ప్రక్రియనూ ఈ కమిటీ నిర్వర్తిస్తుందని, దరఖాస్తు చేసుకున్న 48 గంటల్లోపు ఆయా ప్రటకనలకు సర్టిఫికేషన్ ఇస్తుం దని తెలిపారు. ఈ సమావేశానికి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, తదితరులు హాజరయ్యారు.



## కాంగ్రెస్ లో చేరిన మాజీ మున్సిపల్ చైర్మన్

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజక వర్గం భీమ్‌గల్ మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లెల రాజశ్రీలక్ష్మణ్ నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి, బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి జీవన రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రజా పాలనకు ఆకర్షితులై,పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని చేరిన వారు తెలిపారు.అనంతరం ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గం లో పార్టీ పటిష్టతకు పనిచేసే జీవన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొదిరె స్వామి,జెజె నర్సయ్య, పల్లే శేఖర్,కోరాడి లింబాద్రి ,రంజిత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## గోపాల్ మృతి పట్ల ఎమ్మెల్యే సంతాపం

**వనపర్తి విశాల భారతి::** జిల్లా కేంద్రంలోని ఎన్నో ఏళ్లుగా గోపాల్ టిఫిన్ సెంటర్ తెలియని వాళ్ళు లేరు. గోపాల్ గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందడం చాలా బాధాకరమైన విషయమని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి గోపాల్ మృతి దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ పుట్ట పాకల మహేష్, లక్కాకుల సతీష్, వనపర్తి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్వతాలు, నాయకులు సత్యశీల రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అఖండ హరి నామ సప్త కార్యక్రమంలో సురేష్ షేట్కార్

**నారాయణఖేడ్, విశాల భారతి:**నారాయణాఖేడ్ ని యోజికవర్గం కంగ్టి మండల్ జాంగి (బి )అఖండ హరి నామ సప్త ముగింపు సందర్బంగా జహీరాబాద్ పార్ల మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షేట్కార్ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంతోష్ పటేల్, వెంకట్ రావు పటేల్, బ్రాహ్మణద్ రెడ్డి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## మటన్ విక్రయాలపై ఆకస్మిక తనిఖీ

■ మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వర్ రెడ్డి

**వనపర్తి విశాల భారతి::** గత కొన్ని నెలలుగా మటన్, చికెన్ విక్రయదారులు విచ్చలవిడిగా అపరిశుభ్ర వాతావరణంలో అమ్ముతున్నారన్న ఆరోపణలు వస్తుండడంతో ఆకస్మిక తనిఖీ చేయడం జరిగిందని మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వర్ రెడ్డి తెలిపారు. బుధవారం ఉగాది పండుగ సందర్భం గా జిల్లా కేంద్రంతోపాటు, చుట్టుపక్కల గ్రామాల్లో నుంచి మాంసప్రియులు కొనుగోలు చేసేందుకు వస్తూ ఉంటారు. పండగ పూట మాంసం విక్రయాలు జోరుగా సాగుతుంది. మేకలను, గొర్రెలను వధించే సమయంలో అనారోగ్యన బారినబడిన జీవలను సైతం మంచి వధించి వికయిస్తున్నారు. ఖచ్చితంగా నాణ్యత ప్రమాణాలు పాటించి విక్రయాలు చేయాలని వ్యాపార స్తులకు హెచ్చరించారు. నిబంధన ఉల్లంగిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. అయన వెంట జవాన్లు వెంకటేష్, మునిస్వామి, పలువురు ఉన్నారు.



## విప్లవ సాంస్కృతిక సేనాని కామ్రేడ్ కానూరి

**సిరికొండ, విశాల భారతి:**విప్లవ సాంస్కృతిక సేనాని, కామ్రేడ్ కానూరి వెంకటేశ్వరరావు అని సిపిఐ ఎంఎల్ CPI(ML)మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు వి .ప్రభాకర్ అన్నారు. సిరికొండ మండలం రావూట్ల గ్రామంలో బుధవారం అరునోదయ సం స్కృతిక సమాఖ్య వ్యవస్థపకులు, విప్లవ సాంస్కృతి కోద్యమ నిర్మాత కామ్రేడ్ కానూరి వెంకటేశ్వర్రావ్ వర్ధంతి సభను అరుణోదయ సంస్కృతిక సమాఖ్య, సిరికొండ సిపిఐ ఎంఎల్ CPI(ML)మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కానూరి చిత్రపటానికి పూలమాలలు వేసి, రెండు నిముషాలు మౌనం పాటించి నివాళులార్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతు.. తెలంగాణ సాయుధరైతంగా పోరాటం, శ్రీకాకుళ గిరిజన రైతంగా పోరాటాల స్పూర్తితో విప్లవ సంస్కృతికొద్య మం వైపు నిలిచి విప్లవ సంస్కృతిక రంగం అభివృ ద్ధి కోసం విశేషమైన కృషి చేసిన గొప్ప కళాతపస్వి అయన అన్నారు. త్యాగల చాలల్లో విప్లవ గేయల్ని రచించి ప్రజల్లో చైతన్యంను రగిలించడన్నారు. ఈ సందర్బంగా సిపిఐ ఎంఎల్ CPI(ML) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ సభ్యులు వి. రామకృష్ణ, ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి బి. దేవారం, పి ఓ డబ్ల్యు (POW) జిల్లా అధ్యక్షురాలు వి. గోదావరిలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో (POW)పి ఓ డబ్ల్యు ఆర్మూర్ డివిజన్ అధ్యక్షురాలు రమ, CPI(ML), జిల్లా నాయకులు నర్సవ్వ, మాస్ లైన్ సిరికొండ మండల కార్యద ర్శి ఆర్ రమేష్, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సింజెంటా ఎన్ కే 6802తో అధిక దిగుబడులు

■ బంజరుపల్లెలో మొక్కజొన్న క్షేత్రప్రదర్శన

■ టెర్రిటరీ మేనేజర్ పోతావేణి సతీష్

**చిగురుమామిడి, విశాల భారతి:**సింజెంటా NK 6802తో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని టెర్రిటరీ మేనేజర్ పోతావేణి సతీష్ తెలిపారు. బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమా మిడి మండలం సుందరగిరి గ్రామ పరిధిలోని బం జేరుపల్లిలో తాడం వెంకటేష్ అనే యువ రైతు తన వ్యవసాయ భూమిలో వేసిన సింజెంటా NK 6802 మొక్కజొన్న పంటలో క్షేత్ర ప్రదర్శనను పెద్ద ఎత్తున నిర్వహించారు. సింజెంటా NK 6802 మొక్కజొ న్న రకం సమానమైన కంకులు, అధిక బరువైన గింజలతో అధిక దిగుబడి, ఎటువంటి తెగులు లేకుండా రోగనిరోధక శక్తిని కలిగి ఉంటుందన్నా రు. అదేవిధంగా పురుగుతాకిడి లేకుండా ఎకరానికి 46క్వింటాళ్ల అధిక దిగుబడి వస్తోందని టెర్రిటరీ మేనేజర్ మేనేజర్ సతీష్ అన్నారు. ఈ కార్యక్రమం లో గంధం నారాయణ, గంధం రాములు, తాడం వెంకటేష్, గుండెకారి మాధవ్,పన్యాల శ్రీధర్ రెడ్డి, రాయిని చంద్రయ్య, గంధం చంద్రయ్య రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com

గురువారం,
11.04.2023
హైదరాబాద్
vishalabharathi Telugu Daily



# ఇండస్ట్రీకి ఎలాంటి సాయం కావాలన్నా చేస్తాం

## :డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

అందాల నటి అంజలి 'గీతాంజలి' ట్రెండ్‌సెట్టర్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం "గీతాంజలి మళ్లీ వచ్చింది" చిత్రం మీద అందరి దృష్టి పడింది. ఈ చిత్రాన్ని శివ తుర్లపాటి దర్శతక్వంలో MVV సినిమాస్‌తో కలిసి కోన ఫిల్మ్స్ కార్పొరేషన్‌పై కోన వెంకట్ నిర్మించారు. హారర్ కామెడీ జోనర్‌లో భారీ బడ్జెట్‌తో రూపొందిన 'గీతాంజలి మళ్లీ వచ్చింది' చిత్రాన్ని ఏప్రిల్ 11న విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గారు, సిద్ధు జొన్నలగడ్డ గారు, విజయేంద్ర ప్రసాద్ గారు, డైరెక్టర్ వశిష్ట గారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ ఈవెంట్‌లో.. భట్టి విక్రమార్క్ మాట్లాడుతూ.. 'మిత్రులు కోన వెంకట్, పెద్దలు విజయేంద్ర ప్రసాద్, ఈవెంట్‌కు వచ్చిన వారందరికీ నమస్కారాలు. తెలుగు పరిశ్రమకు మంచి విజయాలు రావాలని ఉగాది సందర్భంగా కోరుకుంటున్నాను. కోన గారు నాకు ఎన్నో ఏళ్ల నుంచి మిత్రులు. వ్యక్తిగతంగా, రాజకీయంగా మాకు ఎంతో అనుబంధం ఉంది. గీతాంజలి మళ్లీ వచ్చింది పెద్ద హిట్ అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మధ్య తరగతి వాళ్లని మరో ప్రపంచంలోకి తీసుకెళ్లే సాధనమే సినిమా. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆనందాన్ని ఇచ్చేది సినిమా పరిశ్రమ. ప్రభుత్వ పరంగా ఇండస్ట్రీకి ఎలాంటి సాయం కావాలన్నా చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. మా కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కూడా ఇండస్ట్రీకి అండగా నిలబడుతూనే వచ్చింది. ఇప్పుడు కూడా ఎలాంటి సాయం అయినా చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. నన్ను ఈవెంట్‌కు పిలిచిన మిత్రులు కోన వెంకట్ గారికి థాంక్స్' అని అన్నారు. సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ.. 'డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారు, ఇండియన్ సినిమా ఇండస్ట్రీకి పయనీర్ అయిన విజయేంద్ర ప్రసాద్ గార్లతో స్టేజ్ మీద ఉండటం ఆనందంగా ఉంది. అంజలికి ఇది 50వ సినిమా. గీతాంజలి మళ్లీ వచ్చింది ఏప్రిల్ 11న రాబోతోంది. సీక్వెల్స్ హిట్ అవ్వదు అన్నోళ్లకి టిల్లు స్క్వేర్‌తో అట్లుంటది మనతోని అని చూపించాను. గీతాంజలి మళ్లీ వచ్చింది టీం కూడా చాటి చెబుతుంది. ఈ సినిమా పెద్ద హిట్ అవుతుంది. కోనగారు చాలా మంచి వ్యక్తి. నా గెలుపుని తన గెలుపుగా భావించి సెలెబ్రేట్ చేశారు. కోన గారు లాంటి వ్యక్తితో నాకు పరిచయం ఉండటం అదృష్టం. ఆయనతో ఎప్పుడు కూర్చున్న సినిమా సంగతులెన్నో చెబుతుంటారు. సినిమా టీంకు ఆల్ ది బెస్ట్' అని అన్నారు.



# ప్రభాస్ యాక్షన్ మూవీ- కన్ఫర్మ్ చేసిన దర్శకుడు హను రాఘవపూడి

'సీతారామం' హ్యాజ్ బ్లాక్‌బస్టర్ తో అద్భుతమైన ఫామ్‌లో ఉన్న దర్శకుడు హను రాఘవపూడి తన నెక్స్ట్ ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేశారు. రెబల్ స్టార్ ప్రభాస్‌తో యాక్షన్ అంశాలతో కూడిన ఫిక్షనల్ పీరియాడిక్ చిత్రం కోసం చేతులు కలపనున్నారు హను రాఘవపూడి. వరంగల్‌లోని ఎన్ఐటీలో జరిగిన ఓ కార్యక్రమంలో హను రాఘవపూడి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు మాట్లాడుతూ ప్రభాస్‌తో తన సినిమా గురించి అఫీషియల్ అనౌన్స్ మెంట్ చేశారు. "ప్రభాస్‌తో నా నెక్స్ట్ చిత్రం హిస్టరీ ఆల్టర్నేటివ్ నెరేటివ్ తో కూడిన పీరియాడికల్ యాక్షన్."అన్నారు. ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్న విశాల్ చంద్రశేఖర్ ఇప్పటికే మూడు పాటలను కంపోజ్ చేసినట్లు దర్శకుడు తెలియజేశారు. ఈ డెడ్లీ కాంబినేషన్‌లో ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ నవీన్ యెర్నేని, వై రవిశంకర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. మరిన్ని వివరాలు త్వరలో తెలియజేస్తారు మేకర్స్.



# విశాల్ 'రత్నం' 'చెబుతావా' విడుదల

మాస్, యాక్షన్ హీరో విశాల్ ప్రస్తుతం రత్నం సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. జీ స్టూడియోస్‌తో పాటు స్టోన్ బెంచ్ ఫిల్మ్స్ సంయుక్తంగా 'రత్నం' చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కార్తికేయన్ సంతానం నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. యాక్షన్ డైరెక్టర్ హరి ఈ మూవీకి దర్శకత్వం వహిస్తున్నారు. హరి దర్శకత్వంలో రాబోతుండటంతో రత్నం మీద మంచి హైప్ ఏర్పడింది. ఈ మూవీని శ్రీ సిరి సాయి సినిమాస్ బ్యానర్ మీద తెలుగులో సీహెచ్ సతీష్ కుమార్, కే రాజ్ కుమార్ సంయుక్తంగా రిలీజ్ చేస్తున్నారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన గ్లింప్స్, సాంగ్స్ అన్నీ కూడా సోషల్ మీడియాలో మంచి ఆధరణను దక్కించుకున్నాయి. రత్నం చిత్రంలో విశాల్‌కి జోడిగా ప్రియా భవాని శంకర్ నటించారు. తాజాగా ఈ మూవీ షూటింగ్ పూర్తయినట్టుగా మేకర్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఈ సినిమా ఏప్రిల్ 26న విడుదల కానుంది. సినిమా విడుదల తేదీ దగ్గర పడుతున్న క్రమంలో ప్రమోషన్స్ పెంచారు. తాజాగా ఈ సినిమా నుంచి మంచి మెలోడియస్, ఎమోషనల్ సాంగ్ 'చెబుతావా'ను రిలీజ్ చేశారు. ఈ పాటకు శ్రీమణి సాహిత్యం, సింధూరి విశాల్ గాత్రాన్ని అందించారు. దేవీ శ్రీ ప్రసాద్ ఇచ్చిన బాణీ ఎంతో విన సొంపుగా ఉంది.

# బాక్ నుంచి శివానిగా తమన్నా భాటియా

'అరణ్మనై' తమిళంలో సూపర్ హిట్ ఫ్రాంచైజీ, తెలుగులో విడుదలైన అన్ని వెర్షన్లు హిట్ అయ్యాయి. ఈ హారర్-కామెడీ సిరీస్ నాల్గవ ఫ్రాంచైజీ తెలుగులో 'బాక్' పేరుతో వస్తోంది. ఈ చిత్రానికి సుందర్ సి దర్శకత్వం వహించారు. అవ్ని సినిమాక్స్ పి లిమిటెడ్ పతాకంపై ఖుష్బు సుందర్, ఎసిఎస్ అరుణ్ కుమార్ నిర్మించారు. ఈ చిత్రంలో సుందర్ సి హీరోగా నటిస్తుండగా, తమన్నా భాటియా, రాశి ఖన్నా కథానాయికలుగా నటిస్తున్నారు, వై వెన్నెల కిషోర్, శ్రీనివాసులు, ఢిల్లీ గణేష్, కోవై సరళ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. తమన్నా ఫస్ట్ లుక్ పోస్టర్‌లను మేకర్స్ రివీల్ చేయడంతో తెలుగు ప్రమోషన్స్ మొదలయ్యాయి. తమన్నాని శివానిగా పరిచయం చేసారు. ఆమె సాంప్రదాయ గెటప్‌లో కనిపిస్తుంది. సుందర్ సి శివశంకర్‌గా పరిచయం కాగా, అతని క్యారెక్టర్ పోస్టర్‌లో అనుమానాస్పదంగా కనిపిస్తున్నారు. రెండు పోస్టర్లు బాక్ లో కొన్ని స్పైన్ -చిల్లింగ్ ఎలిమెంట్ తో ఆకట్టుకున్నాయి. హిప్హాప్ తమిళా సంగీతం అందించగా, ఇ కృష్ణమూర్తి సినిమాటోగ్రఫీ, ఫెన్నీ ఆలివర్ ఎడిటింగ్‌ను పర్యవేక్షిస్తున్నారు. గురురాజ్ ఆర్ట్ డైరెక్టర్. ఈ చిత్రం తెలుగు హక్కులను సొంతం చేసుకున్న ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్ఎల్‌పి ఏపీ, తెలంగాణ లో భారీ విడుదలను ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రం ఏప్రిల్‌లో ప్రేక్షకుల ముందుకు రానుంది.






# 'గౌడ్ సాబ్' మూవీ టైటిల్ పోస్టర్- రిలీజ్


రెబల్ స్టార్ కృష్ణంరాజు బంధువు యంగ్ హీరో విరాట్ రాజ్ హీరోగా అరంగేట్రం చేస్తున్నాడు. ప్రముఖ కొరియోగ్రాఫర్ గణేష్ మాస్టర్ ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. మల్లీశ్వరి సమర్పణలో శ్రీపాద ఫిలింస్ బ్యానర్‌పై ఎస్ఆర్ కళ్యాణమండపం రాజు, కల్వకోట వెంకట రమణ, కాటూరి సాయికృష్ణ కార్తీక్‌లు ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఈరోజు పూజా ముహూర్తంతో సినిమా గ్రాండ్‌గా లాంచ్ అయింది. స్టార్ డైరెక్టర్ సుకుమార్ టైటిల్‌ను లాంచ్ చేశారు. ఈ చిత్రానికి 'గౌడ్ సాబ్' అనే పవర్ ఫుల్ టైటిల్ పెట్టారు. పూజా కార్యక్రమాలతో ఈ చిత్రం ఘనంగా ప్రారంభమైయింది. డైరెక్టర్ సుకుమార్ మేకర్స్ కు స్క్రిప్ట్ అందించగా, రాహుల్ షిప్లిగంజ్ క్లాప్ కొట్టారు. జోనీ మాస్టర్, భాను మాస్టర్, అన్నీ మాస్టర్ కెమెరా స్విచ్ ఆన్ చేయగా గణేష్ మాస్టర్ ముహూర్తం సన్నివేశానికి దర్శకత్వం వహించారు. మూవీ లాంచింగ్ సందర్భంగా డైరెక్టర్ సుకుమార్ మాట్లాడుతూ.. గణేష్ చాలా ప్రతిభావంతుడు. 'జగడం' సినిమాలో కొరియోగ్రఫర్ గా పరిచయం చేశాను. తన పరిచయమే ఒక సునామీలా వుంది. ప్రతి మూమెంట్ ని చాలా కొత్త చేశాడు. తనకి పరిశ్రమ చాలా మంచి భవిష్యత్ వుంటుందని అప్పుడే చెప్పాను. తను చాలా క్రియేట్ గా వుంటాడు. తన చేసిన ప్రతి పాటలో కథ వుంటుంది. పాట ద్వారా కథ చెప్పే నేర్పు తనకి వుంది. ఇప్పుడు గౌడ్ సాబ్ తో తను దర్శకుడిగా మారడం ఆనందంగా వుంది. తను ఈ కథ చెప్పినప్పుడు షాక్ అయ్యాను. కథ చాలా చాలా బావుంది. టైటిల్ లో కూడా ట్విస్ట్ వుంది. ఇంత మంచి కథతో వస్తున్న ఈ సినిమా ఖచ్చితంగా అద్భుతం అవుతుంది. తను చెప్పిన పాయింట్ చాలా గొప్పగా వుంది. హీరో, నిర్మాతలు, టీం అందరికీ ఆల్ ది బెస్ట్'' తెలిపారు. డైరెక్టర్ గణేష్ మాస్టర్ మాట్లాడుతూ.. డ్యాన్స్ మాస్టర్ గా నన్ను ఎంతగానో ఆదరించారు. ఇప్పుడు మరో అడుగు వేశాను. దీనికి కూడా మీ అందరి సపోర్ట్ కావాలి. ఇప్పటివరకూ నేను చేసిన పాటలు చూశారు. ఇప్పుడు సినిమా చూడబోతున్నారు. గౌడ్ సాబ్.. ట్రూ లవ్ స్టొరీ. తప్పకుండా ఆడియన్స్ ఎంజాయ్ చేస్తారు. మీ అందరి ప్రోత్సాహం కావాలి. సుకుమార్ గారికి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గారికి ధన్యవాదాలు' తెలిపారు. నిర్మాతలు మాట్లాడుతూ.. సుకుమార్ గారికి ధన్యవాదాలు. గౌడ్ సాబ్.. ట్రూ లవ్ స్టొరీ. ఎస్ఆర్ కళ్యాణ్ మండపం ఎంతలా అలరించిందో గౌడ్ సాబ్ కూడా అదే విధంగా ప్రేక్షకులకు మంచి ఎంటర్ టైన్మెంట్ పంచుతుంది. మీ అందరి ఆదరణ కావాలి' అన్నారు.

# 26న 'సీతా కళ్యాణ వైభోగమే'

సుమన్ తేజ్, గరీమ చౌహన్ హీరో హీరోయిన్లుగా డ్రీమ్ గేట్ ప్రొడక్షన్స్ పతాకంపై సతీష్ పరమవేద దర్శకత్వంలో రాచాల యుగంధర్ నిర్మిస్తున్న చిత్రం 'సీతా కళ్యాణ వైభోగమే'. టైటిల్ ప్రకటనతో ఎంతో పాజిటివ్ వైబ్ క్రియేట్ చేశారు మేకర్లు. సీతా కళ్యాణ వైభోగమే అనే టైటిల్‌లో ఎంత ఫీల్ గుడ్ ఎమోషన్ దాగి ఉందో.. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో అంత వయలెన్స్ కూడా కనిపిస్తోంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌తో ఈ సినిమా ఎలా ఉండబోతోందనే అంచనా అందరికీ వచ్చింది. అందమైన ప్రేమ కథా చిత్రంగా, యాక్షన్ అంశాలతో రాబోతోన్న ఈ మూవీ విడుదల తేదీని నిర్మాత రాచాల యుగంధర్ ప్రకటించారు. ఏప్రిల్ 26న ఈ మూవీని భారీ ఎత్తున విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఇకపై ప్రమోషన్స్ మరింతగా పెంచనున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ మేరకు వదిలిన రిలీజ్ డేట్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది. ఇందులో హీరో హీరోయిన్లు ఎంతో ట్రెడిషనల్ లుక్‌లో కనిపిస్తున్నారు. హీరో హీరోయిన్ల జంట కూడా చూడముచ్చటగా ఉంది. చూస్తుంటే ఆ స్టిల్ పెళ్లి వేడుకలో భాగంగా వచ్చేలా ఉంది.



కామెడీ కింగ్ అల్లరి నరేష్, కొత్త దర్శకుడు మల్లి అంకం దర్శకత్వంలో, చిలక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక నిర్మించిన హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆ ఒక్కటి అడక్కు' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ చిత్రానికి భరత్ లక్ష్మీపతి సహ నిర్మాత. ఈ సినిమాలో అల్లరి నరేష్ సరసన ఫారియా అబ్దుల్లా హీరోయిన్ గా నటిస్తోంది. టాలీవుడ్ బిగ్ డిస్ట్రిబ్యూషన్ హౌస్ ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్‌ఎల్‌పీ 'ఆ ఒక్కటి అడక్కు' ఏపీ, తెలంగాణ థియేట్రికల్ రైట్స్ సొంతం చేసుకుంది. ఈ వేసవిలో సినిమాను గ్రాండ్‌గా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. త్వరలోనే విడుదల తేదీని అనౌన్స్ చేస్తారు. ఇప్పటికే విడుదల టీజర్‌కి అద్భుతమైన స్పందన లభించింది. ఈ చిత్రం తగిన వినోదాన్ని అందిస్తుందని, ఇందులో లీడ్ పెయిర్ మధ్య అందమైన ప్రేమకథ కూడా ఉంటుందని టీజర్ ప్రామిస్ చేస్తోంది.



# 'ఆ ఒక్కటి అడక్కు' థియేట్రికల్ రైట్స్ సొంతం చేసుకున్న ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్‌ఎల్‌పీ

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.